నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 22, డిసెంబర్ 2023 16 పేజీలు



## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు ముస్తాబైన
# మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం



- కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి
- వైకుంఠద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్న స్వామివారు
- ఉత్సవాలకు రానున్న భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన పాలకవర్గంవారు

8లో...

## యాంటీ నార్కోటిక్
# కమిటీలు ఏర్పాటు



- మాదక ద్రవ్యాల నిరోధానికి చర్యలు
- నడుం బిగించిన జిల్లా యంత్రాంగం
- నకిలీ విత్తనాలపై నిఘా
- ఆపరేషన్ స్మైల్ నిర్వాహణకు టీమ్‌ల ఏర్పాటు

ప్రభాతవార్త, డిసెంబర్ 21 ప్రభాతవార్త : మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిరోధానికై పోలీస్ శాఖ ఇప్పటికే గట్టి నిఘా ఉంచి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తుంది. వాహనాల తనిఖీల్లో ఇప్పటి వరకు పెద్ద మొత్తంలో అక్రమంగా సరఫరా చేస్తున్న డ్రగ్స్‌ను స్వాధీనపర్చుకుని కేసులు కూడా నమోదు చేశారు. నేటికీ తనిఖీలు కొనసాగుతూనే ఉన్నాయి. అక్రమ మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల సరఫరా యువతపై తీవ్ర ప్రభావం చూపుతుండడంతో పోలీస్ శాఖ మరింత నిఘా పెంచి నిరోధానికై కట్టుదిట్టమైన చర్యలు చేపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో కఠినంగా వ్యవహరిస్తుండడంతో అధికారులు సైతం నిఘాతో పాటు ఫోకస్ పెంచారు. దేశ భవిష్యత్ నేటి యువతపై ఆధారపడి ఉన్న నేపధ్యంలో మత్తు పదార్థాలకు యువత బానిస కాకూడదనే ఉద్దేశ్యంతో వాటిని నిరోధించేందుకు చర్యలు చేపట్టారు. ఈ నేపధ్యంలో విద్యా సంస్థల్లో సైతం యాంటీ నార్కోటిక్ కమిటీలు ఏర్పాటు చేసేందుకు జిల్లా అధికారులు చర్యలు చేపట్టారు.

2వ పేజీలో...



# పల్లె వెలుగు బస్సు ఎక్కడ..?

### పల్లెల్లో కనిపించని పల్లె వెలుగు బస్సులు

### ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామీణ విద్యార్థులు, ప్రజలు

శాలిగౌరారం 21 ప్రభాతవార్త : పల్లెల్లో నివసించే ప్రజల రవాణా సౌకర్యం కోసం పల్లె వెలుగు బస్సులు నడిచేవి. రాష్ట్ర ప్రభుత్వం పల్లె వెలుగు పేరుతో ఆర్టీసీ బస్సులను పల్లెల్లో ప్రవేశపెట్టి నడిపించేది. కానీ అవి ఇప్పుడు కనిపించడం లేదు. కేవలం పట్టణానికి పరిమితం కావడంతో పల్లెల్లో రవాణా అస్తవ్యస్తంగా మారిందని గ్రామీణ విద్యార్థులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతనంగా ఎన్నికైన స్థానిక శాసన సభ్యులు మందుల సామెల్ బస్సు సౌకర్యం లేని గ్రామాలను పరిశీలించి పల్లెల్లో పల్లె వెలుగు బస్సులు నడిపే విధంగా కృషి చేయాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు. దీనిలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం పూర్తిస్థాయిలో అందే విధంగా చూడాలని శాలిగౌరారం మండల ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే మండలానికి చెందిన నాయకులు ప్రజాప్రతినిధులు రవాణా సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ అధికారులకు తమ వినతులు సమర్పించారు. ఇప్పటికైనా ఆర్టీసీ స్పందించి బస్సులను ప్రవేశపెట్టి రవాణా సౌకర్యం కల్పించాలని శాలిగౌరారం మండల ప్రజలు కోరుతున్నారు.

## త్వరితగతిన పెండింగ్ కేసులు
# పరిష్కరించాలి

- ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలి
- ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలి
- ఈనెల 30న జాతీయ లోక్‌అదాలత్
- జిల్లా యస్.పి కె.అపూర్వరావు



ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ : జిల్లాలో పెండింగ్ కేసులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా యస్‌పి కె.అపూర్వరావు జిల్లా పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈమేరకు గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారి నేర సమీక్షా సమావేశంలో

వివరాలు 2 లో..



# నిధుల దుర్వినియోగంపై విచారణ ప్రారంభం

- విచారణకు రెండు, మూడు రోజులు పట్టే అవకాశం
- పూర్తి స్థాయిలో విచారణ చేపడతాం
- జిల్లా ఆడిట్ అధికారి సంతోష్‌రావు



16లో...

# యాంటీ నార్కోటిక్ కమిటీలు ఏర్పాటు

మొదటి పేజీ తరువాయి

ఎస్పీ రాహుల్‌హెగ్డే, కలెక్టర్ ఎస్. వెంకట్రావ్‌లు ప్రత్యేక దృష్టిసారించారు. జిల్లా స్థాయి అధికారులతో సమావేశాలు నిర్వహించి పలు సూచనలు కూడా చేశారు. ఇతర రాష్ట్రాల నుండి డ్రగ్స్ అక్రమంగా తరలి రాకుండా జిల్లా సరిహద్దుల్లో గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, గంజాయి సాగు చేయకుండా చూడాలని సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. కళాశాలల్లో అధ్యాపకులు, విద్యార్థులు, పేరెంట్స్‌తో కమిటీలు ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పాఠశాలల స్థాయిలో సైతం అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నారు. గంజాయి సాగుపై ముఖ్యంగా వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో దృష్టిసారించాలన్నారు. ఏ మాత్రం సమాచారం తెలిసినా వెంటనే స్పందించి చర్యలు తీసుకునేలా ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ రాహుల్ హెగ్డే, అదనపు ఎస్పీ నాగేశ్వరరావులు పోలీస్ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని సూచించారు. విద్యా సంస్థల్లో యాంటీ డ్రగ్, యాంటీ నార్కోటిక్ కమిటీల ఏర్పాటుకు సమాచారం అందజేయాలని ఆదేశించారు. ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల్లో గంజాయి నిర్మూలన అంశంపై ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలన్నారు. సమాచారం ఇచ్చే వనరులను బలోపేతం చేసుకుంటున్నారు. గంజాయి, నార్కోటిక్ పదార్థాల నివారణకు జిల్లా నార్కోటిక్ పదార్థాల నిరోధక కమిటీతో సమన్వయంతో పనిచేసేలా ముందుకు సాగుతున్నారు. గతంలో గంజాయి సరఫరా చేసిన, వినియోగించిన వారిపై నిరంతరం నిఘా ఉంచి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. గంజాయి రవాణా విషయంలో డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ఇదిలా ఉండగా విద్యా సంస్థల్లో యాంటీ నారో ్కటిక్ కమిటీల ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. విద్యా సంస్థల నుండి సమాచారాన్ని సేకరిస్తున్నారు. యాసంగి వ్యవసాయ సీజన్ ప్రారంభం కావడంతో జిల్లాలో నాసిరకం, కల్తీ విత్తనాలను విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకునేలా జిల్లా యంత్రాంగం నడుం బిగించింది. అవసరమైతే పిడి యాక్టు నమోదు చేయాలని కలెక్టర్ వెంకట్రావ్ ఆదేశించారు. గతంలో జిల్లాలోని పలు మండలాల్లో నకిలీ మిర్చి విత్తనాలతో నష్టపోయామని రైతులు కలెక్టర్‌కు ఫిర్యాధు చేశారు. దీంతో



నకిలీ, నాసిరకం, కల్తీ విత్తనాలపై జిల్లా స్థాయి అధికారులతో పాటు పోలీస్ అధికారులు నిఘా పెంచారు. తనిఖీలు ప్రారంభించారు. గతంలో చోటుచేసుకున్న సంఘటనలను పరిగణనలోకి తీసుకుని తిరిగి పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా 2024, జనవరిలో ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం చర్యలు చేపట్టింది. డివిజన్‌ల వారీగా పోలీస్ టీమ్‌లను ఏర్పాటు చేశారు. నిరాధరణకు గురైన పిల్లలను గుర్తించేందుకు ఈ టీమ్‌లను ఏర్పాటు చేశారు. పోలీస్ టీమ్స్, చైల్డ్ వెల్ఫేర్, హెల్త్ డిపార్టుమెంట్, లేబర్, ఐసిడిఎస్, భరోసా సెంటర్స్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిరాధరణకు గురైన పిల్లలను గుర్తించాల్సిన అవసరం ఉంది. బాలలు వెట్టిచాకిరీకి గురి కాకుండా చూడాల్సిన అవసరం ఉంది. హోటల్స్, మైన్స్, ఇటుకల తయారీ పరిశ్రమలు, మెకానిక్ షాపులు, దాబాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించనున్నారు. వాటిల్లో బాలలు పనిచేస్తున్నట్లు గుర్తిస్తే సంరక్షణ కేంద్రాలకు తరలించి తల్లిదండ్రులకు అప్పగించే విధంగా జిల్లా పోలీసులు చర్యలు చేపడుతున్నారు. పిల్లలను వేధింపులకు గురి చేసినా, వెట్టి చాకిరీ చేయించుకున్నా వారి సమాచారాన్ని డయల్ 100, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కు ఇవ్వాలని ఎస్పీ సూచించారు. పక్కా ప్రణాళికతో జనవరి నుండి ఆపరేషన్ స్మైల్‌ను సమర్థవంతంగా అమలు చేసేందుకు పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. ఏది ఏమైనప్పటికీ ఒక వైపు మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిరోధానికి మరో వైపు నాసిరకం, కల్తీ విత్తనాల విక్రయాన్ని అరికట్టేందుకు ఆపరేషన్ స్మైల్ అమలుపరిచేందుకు జిల్లా యంత్రాంగం నడుం బిగించింది.

# త్వరితగతిన పెండింగ్ కేసులు పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాయి

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పెండింగ్ లోఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసుల గురించి అడిగి, గ్రేవ్‌నాన్ గ్రేవ్ కేసులలో ఇన్వెస్టిగేషన్ చేసేటప్పుడు ప్రతి కేసులో క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ తో పూర్తి పారదర్శకంగా చేయాలన్నారు. కేసు నమోదు నుండి చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్నికూలంకుషంగా పరిశోధన చేసి ఫైనల్ చేయాలన్నారు. ఫోక్సో, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని సూచించారు. అవసరమైతే సంబంధిత న్యాయమూర్తులను స్వయంగా కలిసి కేసుల పరిష్కారానికి మరింత చొరవ చూపాలని సూచించారు. దీర్ఘకాలంగా పెండింగులో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కేసుల విషయంలో నిరంతర పర్యవేక్షణ ఉంటుందని, కొత్త కేసులతోపాటు చాలాకాలంగా పెండింగ్ కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించడం ద్వారా కేసుల సంఖ్య తగ్గించే దిశగా అన్నిస్థాయిల అధికారులు పనిచేయాలన్నారు. తెలంగాణ రాష్ట పోలీసుశాఖ చేపట్టిన 16ఫంక్షనల్ వర్టికల్స్ రిసెప్షన్, క్రైమ్ వర్టికల్, టెక్‌టీమ్, స్టేషన్ రైటర్, కోర్టుడ్యూటీ ఆఫీసర్, తదితర వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. అదే విధంగా మహిళల భద్రతకు మరింత భరోసా కల్పిస్తూ వారి రక్షణ ప్రధాన ధ్యేయంగా నాణ్యమైన, సత్వర సేవలు అందించాన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని,



బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని, దొంగతనాలు జరగకుండా పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని అనుసరించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని తెలియజేశారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని, ఓవర్ స్పీడ్, ట్రిపుల్ డ్రైవింగ్, మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని తెలిపారు. రిపీటెడ్ గా ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై పిడి యాక్ట్ ను నమోదు చేస్తామని హెచ్చరించారు. అలాగే ఈ నెల 30 న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజి పడదగిన చిన్నచిన్న కేసులలో సత్వర న్యాయం జరుగుతుందని, కక్షి దారులకు అందరూ సద్వినియోగం చేసుకోవాలి సూచించారు. ఈ సమావేశంలో నల్లగొండ డీఎస్పీ మామిళ్ల శ్రీధర్‌రెడ్డి, మిర్యాలగూడ డిఎస్పీ వెంకటగిరి, డిసిఆర్‌బి డిఎస్పీ సైదానాయక్, సిఐలు, యస్.ఐ లు పాల్గొన్నారు.

## మండల స్థాయి బిఎల్‌ఓలకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం

**కేతేపల్లి, డిసెంబర్ 21, ప్రభాతవార్త:**

కేతేపల్లి తహశీల్దార్ ఆఫీస్‌లో బుధవారం మండల స్థాయి బిఎల్‌ఓలకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణలో 01.01.2024 కట్‌ఆఫ్ తేదిని నిర్ణయించుకొని కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారిని తొలగింపు, మరియు ఓటర్ల జాబితా సవరణలు మొదలగు అంశాలపై కేతేపల్లి ఎంపిడిఓ ఆఫీస్ మీటింగ్ హాల్‌లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణను ఉద్దేశించి తహశీల్దార్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన ఓటర్ల జాబితా తయారు చేయాలని సూచించారు. ఈ శిక్షణలో డిప్యూటీ తహశీల్దార్ ఆర్‌ఐలు, బిఎల్‌ఓ సూపర్వైజర్ నియోజకవర్గ స్థాయి ఎఎల్‌యంటిలు పాల్గొన్నారు.



## వికలాంగుల వాటా తేల్చేవరకు రాష్ట్ర ప్రభుత్వంపై పోరాటం చేస్తాం - మంత్రి వెంకటరెడ్డి



**మునుగోడు డిసెంబర్ 21 ప్రభాతవార్త :** మునుగోడు రైతు వేదికనుంచే రాజా ్యధికారంలో వికలాంగుల వాటా తేలే ్చంతవరకు రాష్ట ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై రాజీలేని పోరాటం కొన సాగిస్తామని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో రైతు వేదికలో ఏరా ్పటు చేసిన నల్లగొండ జిల్లా నూతన అధ్యక్షులు మత్స్యగిరి ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ నల్లగొండలో బిసిలకోసం ఎమ్మెల్యే సీటును త్యాగం చేస్తానన్న మంత్రి వెంకటరెడ్డి చేయకుండా బిసిలను మోసం చేశారన్నారు. కనీసం వికలాంగుల కోసం భువనగిరి ఎంపి టికెట్‌ను త్యాగం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రాష్టవా ్యప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలపై సుదీర్ఘంగా చర ్చించి అసెంబ్లీని ప్రతే ్యకంగా రెండు రోజులు సమావేశంపరిచి 30లక్షల మంది వికలాంగుల సమస్యలపై సమగ్ర చర ్చ జరపాలని కోరారు. వికలాంగులందరికీ ఉచిత ప్రయాణం కల్పించాలని కోరారు. వికలాంగులు స్వయంఉపాధితో బతికేందుకు రూ. 15లక్షలు వికలాంగ బందు ఇవ్వాలని కోరారు. ఇండ్లులేని వికలాంగులందరికీ డబల్ బెడ్‌రూంఇల్లు నిరి ్మంచి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట అధికార ప్రతినిధి పువ్వల్ వెంకట్‌సింగ్, రాష్ట సీనియర్ ఉపాధ్యక్షులు ఈదయ ్యబాబు, మహిళ అధ్యక్షురాలు గుడిపల్లి సుమతి, మునుగోడు మండల అధ్యక్షుడు తలారి సహదేవుడు, వంటెపాక ముత్తయ్య, నాయకులు బొల్లెద్దు రామకృష్ణ, పరమేష్, శ్రీకాంత్, ఈద పరమేష్, నకిరెకంటి వెంకన్న, బోరు రవీందర్, కడగాని మంగమ్మ, జాల భాగ్యమ్మ, గుండెబోయిన అలివేలు, కారింగు రేణుక, శేఖర్, సత్యనారాయణ, అంజయ్య, వంటెపాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

## లింగ వివక్షతను రూపుమాపుదాం ..సూపర్వైజర్ రజిని

త్రిపురారం, 21డిసెంబర్, ప్రభాతవార్త:




సమాజంలో నెలకొన్న అంతరాలను తొలగించేందుకు లింగ వివక్షతను రూపుమాపుదామని ఐసిడిఎస్ సూపర్వైజర్ రజిని అన్నారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బేటి బచావో-బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, కిశోర బాలికలు, గర్భినీలు బాలింతలకు అందుతున్న సేవలను సద్వినియోగం చేసుకుని పౌష్టికాహారంతో ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలన్నారు. బాల్యవివాహాలను, బాలికల అక్రమ రవాణా, చిన్నారుల శారీరక ఎదుగుదల, పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రతలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్నాటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పులిజాల విష్ణు కుమార్, అంగన్వాడీ టీచర్లు కె.శైలజ, ఈ.యెల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సభ్యుల సస్పెన్షన్‌ను ఖండిస్తున్నాం

## : సిపిఎం జిల్లా కార్యదర్శి జహాంగీర్

*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

పార్లమెంట్‌లో భద్రతా లోపం వల్ల అగంతకులు బిజెపి ఎంపీ సహకారంతో పార్లమెంట్‌లోకి ప్రవేశించి బీబత్సవం సృష్టించడం వల్ల పార్లమెంట్ భద్రతకే భంగం కలిగిందని దీని మీద అధికార పార్టీని సమాదానం చెప్పాలని ప్రశ్నించిన పార్లమెంట్ సభ్యులు 143 మందిని సస్పెన్షన్ చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తున్నామని, వామపక్షాల పక్షాన ఈ నెల 22న జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహాంగీర్ తెలిపారు. గురువారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో జిల్లా కమిటీ సభ్యులు ఎండి.పాషా అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా అధికార పార్టీ ఎంపీ దీనికి సహకరించడం రాజ్యాంగ విదలువలను హరించడమేనన్నారు. దీనిపై ప్రధాని మోడీ స్పష్టమైన సమాదానం చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా చేపట్టే నిరసన కార్యక్రమాలను ప్రజలను సమీకరించి విజయవంతంగా కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో




జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దోనూరి నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శి బండారు నర్సింహా, గడ్డం వెంకటేశం, దండ అరుణ్‌కుమార్, ఆకుల ధర్మయ్య, గోపగోని లక్ష్మణ్‌గౌడ్, గోశిక స్వామి, చేకూరి ఈదయ్య, గోశిక కరుణాకర్, ఉష్కాగుల రమేష్‌గౌడ్, ఉష్కాగుల శ్రీను, ఎర్ర ఊషయ్య, ఎండి.ఖయ్యూం తదితరులున్నారు.

# ఈనెల 23న గడ్డిపల్లి కెవికెలో వ్యవసాయ ప్రదర్శన

*గరిడేపల్లి,డిసెంబర్ 21 ప్రభాతవార్త*

గరిడేపల్లి మండలం గడ్డిపల్లి కృషి విజ్ఞానకేంద్రంలో ఈనెల 23 శనివారం రోజు కిసాన్‌మేళా,వ్యవసాయ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కెవికె ఇన్‌చార్జ్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డి.నరేష్ గురువారం విలేకరులకు తెలిపారు. ఈసంద ర్భంగా ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు కిసాన్ మేళా, వ్యవసాయ ప్రదర్శనలు నిర్వహిస్తారని తెలిపారు. ఈప్రదర్శనలో రైతులు, కంపెనీలు తమ ఉత్పత్తులను స్టాల్స్‌లో ప్రదర్శించ వచ్చన్నారు. దీనిలో భాగంగా వ్యవసాయానికి సంబంధించిన అంశాలపై నమూనాల ప్రదర్శనలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆధునిక వ్యవసాయం పద్దతులపైన,యంత్రాల ప్రదర్శన,జిల్లాలో పండించే పంటలలో అధిక దిగుబడి కి సలహాలు,సూచనలు అందిస్తారని,అధిక సాంద్రత ప్రత్తి సాగుపై రైతులతో చర్చాగోష్ఠిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం, దక్షిణ తెలంగాణ మండలం అసోసియేట్ డైరక్టర్ ఆఫ్ రీసెర్చ్ పాలెం డాక్టర్ ఎం.మల్లారెడ్డి, కాటన్ ప్రాజెక్టు నోడల్ అధికారి డాక్టర్ ఎస్.ఉషారాణి, కలుపు యాజమాన్య శాస్త్రవేత్త డాక్టర్ ఎం.పద్మజతో పాటు కెవికె శాస్త్రవేత్తలు పాల్గొంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వి నియోగం చేసుకోవాలని పెద్ద రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ విద్యా రంగాన్ని పటిష్టవంతం చేయాలి

*సంస్థాన్‌నారాయణపురం, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

విద్యా రంగాన్ని మరింత పటిష్టవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బూక్యా సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ సంస్థాన్ నారాయణ పురంలో పలు తండాల్లో మధ్యాహ్నమే పాఠశాలలకు తాళాలు వేయడం, వీధుల్లో ఆట ఆడుతున్న విద్యార్ధులతో వారి భవిష్యత్తు బూడిద పాలౌతుందని ఆరోపించారు. దీనిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం కొరవడిందన్నారు.



ఉపాధ్యాయుల పనితీరు, అధికారుల పర్యవేక్షణ లోపం మూలంగా పలు పాఠశాలలు మూత పడ్డాయని ఆయన ఆరోపించారు. ఇందుకు బాధ్యులైన ఉపాధ్యాయులు, అధికారులపై చర్యలు తీసుకుని ప్రభుత్వ పాఠశాలలను మరింతల బలోపేతం చేయాలని కోరారు. ఈ కారక్రమంలో లంబాడి హక్కుల పోరాట నాయకులు ధిరావత్ రవి నాయక్, ఎంపిటిసి శ్రీహరి, శేఖర్, శ్రీనివాస్, కొర్ర దేవ, సర్పంచు జగన్, ఉప సర్పంచు మహేష్, ఉపేందర్, ఈశ్వర్, సునిత, పరంగా తదితరులున్నారు.

# అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలి

## సీడీపీవో పద్మావతి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 21:*



అడపిల్లలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యాబుద్దులు నేర్చుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో గంధం పద్మావతి అన్నారు. గురువారం ప్రాజెక్టు అనుముల పరిధిలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో బాలికలకు బేటీ బచావో, బేటీ పడావో, పోషణ అభియాన్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా న్యూట్రిషన్ వివరాలు, సెల్ఫ్ డిఫెన్స్, ఉమెన్ ట్రాఫికింగ్ గురించి తెలియజేశారు. అదే విధంగా రక్తహీనత రాకుండా రాగిజావలాంటి మంచి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అమ్మాయిల అభివృద్ధికి అటంకంగా ఉన్న బాల కార్మికత, హత్యాచారాలు, బాల్య వివాహాలు నిర్లక్షరాస్యత పై బాలికలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌వో హైమావతి, కస్తూర్బా గాంధీ పాఠశాల అధ్యాపక సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు అన్నదానం

*చౌటుప్పల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త*

చౌటప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం కర్ణ శ్రీనివాసరావు-జనేలి దంపతులు అయ్యప్ప భక్తులకు అన్నదానం చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ఇంగ్లాండ్‌లో స్థిర పడ్డామని, అయ్యప్ప భక్తులకు తమవంతు సహాయంగా దీక్ష చేసే భక్తులకు సహాయం చేయాలన్న లక్ష్యంతో తాను మాల ధరించి అయ్యప్ప భక్తులకు అన్నదానం చేయడం జరిగిందన్నారు. నిత్య దీపారాధన కోసం అయ్యప్ప ఆలయానికి గోశిక రాజేందర్ కుటుంబ సభ్యులతో కలిసి ఏడాది పాటు దీపారాధన నూనెను అందించారన్నారు. ఆలయ కమిటీ పక్షాన వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, గోశిక రాజేందర్, బొడ్డు రాజేందర్‌రెడ్డి,



పెద్దగోని రమేష్‌గౌడ్, అంతటి రాము, జిల్లా చంద్రం, ఉష్కాగుల నాగరాజు, సుక్క సుదర్శన్, పల్చం రాజేష్, మాదని సంపత్, జిట్ట శివకృష్ణ, రామనగోని మహేష్ తదితరులున్నారు.

# ఎంపిఎల్ స్టీల్ పరిశ్రమ విస్తరణకు అనుమతులివ్వొద్దు

## బైకాని నాగరాజు యాదవ్

**చిట్యాల రూరల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:** చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామశివారులో ఉన్న ఎంపి ఎల్ స్టీల్ ఇండస్ట్రీ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమ విస్తరణకు అనుమతులు ఇవ్వొద్దని కోరుతూ వెలిమినేడు గ్రామానికి చెందిన గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘం అధ్యక్షుడు బైకాని నాగరాజు యాదవ్ గురువారం జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ పరిశ్రమ వల్ల వెలిమినేడుతో పాటుగా చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు, జీవాలు పరిశ్రమ నుంచి వెలువడే పొగ, దుమ్ము ధూళితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ, అనారోగ్యపాలపాలై ఇబ్బందులు పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. పరిశ్రమ విస్తరణ పేరుతో వచ్చే నెల 19న నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణను అడ్డుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పుల శ్రీశైలం, దుర్గం లింగస్వామి, మద్యపురం శ్రీశైలం, దేశబోయిన వెంకటేశ్, బైకాని స్వామి, పెంబల మల్లేష్, దోటి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి అర్థిక సహాయం అందజేత

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 21:*

హాలియా మున్సిపాలిటీ ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన షేక్ మైబెల్లి కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందడంతో గ్రామ యువకులు కుటుంబ సభ్యులకు గురువారం అర్థిక సహాయం అందజేశారు. ఈసంద ర్భంగా గ్రామ యువకులు , పెద్దలు, ప్రజలు స్వచ్ఛదంగా సహకరించి చందగా వసూలు చేసిన 71,223 రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేసి గ్రామస్థులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో అంజాద్‌ఖాన్, ఈగల కొండల్, అనుముల సాయి తదితరులు పాల్గొన్నారు.



# వివాహా వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 21:** హాలియా మున్సిపాలిటీలోని లక్ష్మినర్సింహా గార్డెన్స్‌లో నిడమనూరు మండలం వెనిగండ్ల గ్రామానికి చెందిన కట్టెబోయిన రవికుమార్‌యాదవ్ కుమార్తె సౌమ్యశివప్రసాద్‌ల వివాహాంలో ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి గురువారం పాల్గొన్నారు. ఈసంద ర్భంగా నూతన వధూవరులను అయన అశీర్వదించారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీలు పురుషోత్తం, సుందర్‌రెడ్డి, గోన విష్ణువర్ధన్ రావు, కెవీ రామారావు, ఉన్నం సత్యనారాయణ, పెద్దబోయిన శ్రీనివాస్ యాదవ్, జానయ్యగౌడ్, దొరేపల్లి వెంకటేశ్వర్లు, జలీల్, అబ్దుల్ హాలీం, అంజాద్‌ఖాన్, షేక్ జానీ, తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మవిశ్వాసం ఉంటే అంగవైకల్యం అడ్డుకాదు

శ్రీలేఖ పట్టుదల, కృషిని ఆదర్శంగా తీసుకోవాలి

మౌత్ పెయింటింగ్‌తో విద్యార్థులను అలరించిన శ్రీలేఖ

ఆత్మనూన్యతాభావాలకు గురికావద్దు... ప్రతిభతో ఎదగాలి

*కోదాడ రూరల్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)*

ఆత్మవిశ్వాసం, కృషి, పట్టుదల, ఉన్నత లక్ష్యాల సాధనకు నిరంతర కృషి ఉంటే అంగవైకల్యం అడ్డు కాదని శ్రీలేఖ నిరూపించిందని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. గురువారం కళాశాలలో జాతీయ అవార్డు గ్రహీత మౌత్ పెయింటర్ శ్రీలేఖ పెయింటింగ్ ప్రదర్శనలో ఆయన అభినందించి మాట్లాడారు. శరీరంలో తల తప్ప ఏ అవయవం కదిలించలేని స్థితిలో ఉన్న శ్రీలేఖ నిరాశ నిస్పృహలకు లోను కాకుండా ఉన్నత స్థాయికి ఎదిగి అందరికీ ఆదర్శంగా నిలవడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యార్థినిలు తమకు ఎటువంటి లోపాలు ఉన్నా, ఇబ్బందులు ఎదురైనా అధైర్యపడకుండా శ్రీలేఖను ఆదర్శంగా తీసుకుని ప్రతిభతో ప్రతి రంగంలో రాణించాలన్నారు. ఆత్మనూన్యతా భావాలకు గురై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దని సూచించారు. సమాజం నుండి ఎదురయ్యే సవాళ్లను ధైర్యంగా ఎదుర్కోవాలన్నారు. ఆత్మవిశ్వాసమే మౌత్ పెయింటర్‌గా



తనకు ఎంతో గుర్తింపును, గౌరవాన్ని తెచ్చిందన్నారు. కళాశాల విద్యార్థుల ప్రసంగం నుండి తాను ఎంతో ప్రేరణ పొందానని విద్యార్థినిలకు కితాబిచ్చారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం శ్రీలేఖను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ గాంధీ, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్. నాగార్జునరావు, విద్యావేత్త గోనరెడ్డి రామలింగేశ్వరరావు, పోతుగంటి పద్మ, రవీందర్‌రెడ్డి, స్వర్ణభారతి ట్రస్టు నిర్వాహకులు చెన్నకేశవరావు, రాజశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలు ఆహారంగా తీసుకోవాలి

*మునగాల, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)*

ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవాలని సిరి ఫౌండేషన్ చైర్మన్ మొలుగూరి గోపి కోరారు. గురువారం మండల పరిధిలోని జగన్నాథపురం గ్రామంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిరు ధాన్యాల పై అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. చిరు ధాన్యాల సాగుకు ఇదే అనువైన సమయమన్నారు. ఐక్యరాజ్య సమితి 2023 సంవత్సరాన్ని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిందన్నారు. 1960 హరిత విప్లవం తరువాత భారతదేశంలో చిరుధాన్యాల సాగు, వినియోగం క్షీణించిందన్నారు. ప్రతి ఒక్కరు తమకున్న వ్యవసాయ భూములలో కొద్దిపాటి భూములలో చిరుధాన్యాల సాగు




చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా చిరుధాన్యాలైన రాగులు, కొర్రలు, అండుకొర్రలు, అరికలు, సామలు, జొన్నలు, సజ్జలు తదితర పంటల మెలకువలు, యాజమాన్య పద్ధతులు వివరించడం జరిగింది. ముఖ్యంగా మనం తీసుకునే ఆహారంలో ప్రతిరోజు చిరుధాన్యాలు తీసుకుంటే రోగ నిరోధకశక్తి పెరుగుతుందన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలు ఉంటాయన్నారు. మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ లాంటి జబ్బులు వచ్చే అవకాశం లేదన్నారు. రక్తపోటు ఉంటే అవి అదుపులో ఉంచుతాయన్నారు. అనంతరం నిర్వహించిన చిరుధాన్యాల ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 5వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తుల స్వీకరణ

*నడిగూడెం, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)*

2024-25 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో 5వ తరగతిలో ప్రవేశాలకు గాను ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైంది. ఈ నెల 18 నుండి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు స్వీకరిస్తున్నారు. విటిజి సెట్ (2024) సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నోటిఫికేషన్ జారీ చేసి 5వ తరగతిలో ప్రవేశాలకు ధరఖాస్తులను స్వీకరిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, బిసి, జనరల్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి ధరఖాస్తులు చేసుకోవచ్చు. 2024, ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. వచ్చే జనవరి 6వ తేదీ వరకు ధరఖాస్తులు స్వీకరించనున్నట్లు అధికారులు నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. రూ. 100 ప్రవేశ రుసుము చెల్లించి ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసుకోవాలి. ఒక ఫోన్ నెంబర్‌తో ఒక ధరఖాస్తు మాత్రమే చేసుకునే అవకాశం కల్పించారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్నట్లుగా సంబంధిత పాఠశాల నుండి బోనఫైడ్ సర్టిఫికెట్‌ను ధరఖాస్తుకు జతచేసి ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఆంగ్ల మాధ్యమంలో గురుకులాల్లో బోధన నిర్వహిస్తారు. విద్యార్థులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు పూర్తిగావించాలి

*నడిగూడెం, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)*

మండలంలోని రత్నవరం - తెల్లబెల్లి గ్రామానికి వెళ్లే బిటి రోడ్డు నిర్మాణ పనులను వెంటనే పూర్తిగావించాలని బిజెపి నాయకులు కోరారు. గురువారం రోడ్డును పరిశీలించిన అనంతరం మండల బిజెపి అధ్యక్షుడు దున్నా సతీష్ మాట్లాడారు. నెలల తరబడి కంకరపరచి బిటి రోడ్డు నిర్మించకపోవడంతో ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలుగుతుందన్నారు. కంకర తేలి ఉండడంతో వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. అధికారులకు విన్నవించినప్పటికీ స్పందన కొరవడిందంటున్నారు. వెంటనే బిటి రోడ్డు నిర్మాణం పూర్తిగావించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎస్‌కె లతీఫ్, బండారు శోభారాణి, నూకపంగు గురవయ్య, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



## పోటు శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శించిన మేదరమెట్ల అనసూయ

*మునగాల, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)*



మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామానికి చెందిన పోటు శ్రీనివాసరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధులు మేదరమెట్ల సీతారామయ్య సతీమణి అనసూయ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట సిపిఎం గ్రామశాఖ కార్యదర్శి నందిగామ సైదులు, వెలిదండ మాజీ ఎంపిటిసి యానాల సుశీల, అంబటి వెంకటయ్య, యానాల సోమయ్య, మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, వట్టెపు చిన్నసైదులు తదితరులు పాల్గొన్నారు.




## యాజమాన్య పద్దతులు పాటించాలి

*నడిగూడెం, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)*

వరి సాగులో నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలని సీసీఎక్స్ సంస్థ ప్రతినిధి రాజేష్ కోరారు. మండలంలోని రామాపురం గ్రామంలో కోర్ కార్బన్ ఎక్స్ సొల్యూషన్ సంస్థ, స్వామి వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వరి సాగులో తడి, పొడి విధానాలపై అవగాహన కల్పించారు. వరి సాగులో నీరు నిల్వ ఉంచడంతో మీథేన్ అనే విషవాయువు ఉత్పన్నమై వాతావరణంలో మార్పు జరుగుతుందన్నారు. పంటలపై చీడ పీడలు ఆశిస్తాయన్నారు. అధిక దిగుబడి సాధనకు సూచనలిచ్చారు. వరి సాగులో పాటించాల్సిన పద్ధతులను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జ అనసూర్యమ్మ, కోఆర్డినేటర్ లక్ష్మణ్, సూపర్‌వైజర్ సుధాకర్‌రెడ్డి, రైతులు వీరాంజనేయులు, నర్సింహారావు, రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మందులు, నిత్యావసరాలు పంపిణీ

*కోదాడ రూరల్, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)*



వాసవి క్లబ్ పట్టణ అధ్యక్షుడు ఇమ్మడి సతీష్ కుమార్తె ఆముక్తమాల్యద జన్మదినం సందర్భంగా వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఆజాద్‌నగర్‌లో నివాసం ఉంటున్న బీదరికంతో బాధపడుతూ అనారోగ్యం పాలైన ఆదినారాయణకు కావాల్సిన మందులు, నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులను అందజేశారు. వాసవి క్లబ్ ఉపాధ్యక్షుడు కొత్తా శ్రీకాంత్ ఆదినారాయణ పరిస్థితిని తెలుసుకుని అధ్యక్షుడు దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కార్యదర్శి సేకు శ్రీనివాసరావు, కోశాధికారి వెంపటి ప్రసాద్, ఐపీసీ చల్లా విజయశేఖర్, రీజియన్ చైర్మన్ జగిని ప్రసాద్, దోగుపర్తి హైమావతి, చల్లా లక్ష్మీనర్సయ్య, రంగా కోటేశ్వరరావు, గుడుగుంట్ల సాయి, శ్రీరంగం లక్ష్మణ్, వెంపటి వెంకటేశ్వర్లు, రంజిత్‌కుమార్, ఇమ్మడి సంధ్యారాణి, బేబి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లో భోజన మెను తప్పక పాటించాలి

*పాలకవీడు, డిసెంబర్ 21 (ప్రభాతవార్త)*

ప్రభుత్వ పాఠశాలల్లో భోజన మెనును తప్పక పాటించాలని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అన్నారు. గురువారం మండలంలోని పలు పాఠశాలల్లో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా బాలికల పాఠశాల నూతన భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థుల వద్దకు వెళ్లి భోజన మెను వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించారు. పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో చత్రునాయక్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సెంట్రల్ బ్యాంకు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మర్రిగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండల కేంద్రంలో గురువారం సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా 113వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బ్యాంకులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు వ్యవస్థాపకులు సర్ సొరాబ్జీ పోచ్కన్‌వాలా చిత్రపటానికి బ్రాంచ్ మేనేజర్ కేతావత్ చందు నాయక్, సిబ్బంది పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ చందునాయక్ మాట్లాడుతూ భారతీయ వ్యవస్థాపకులచే ఏర్పాటు చేసిన చేయబడిన తొలి స్వదేశీ బ్యాంకు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా అని పేర్కొన్నారు. బ్యాంకు ఆవిర్భవించిన నాటి నుంటి ఖాతాదారులకు మెరుగైన సేవలందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖాతాదారులు నీలా మహేశ్వర్, రమేష్, శరవణ చారి తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై నుండి కింద పడిన గీత కార్మికుడు

మర్రిగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన కొంపెల్లి రాములుగౌడ్ ప్రమాదవశాత్తు తాటి చెట్టుపై నుండి కిందపడి తీవ్రంగా గాయపడిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. రాములుగౌడ్ వృత్తి రీత్యా తాటి చెట్టు ఎక్కిన క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. సంబంధిత అధికారులు గీత కార్మికుడికి ప్రభుత్వం నుండి ఎక్స్‌గ్రేషియా అందజేయాలని మండల గౌడ సంఘం అధ్యక్షులు పందుల రాములుగౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కుక్కడపు ముత్యాలుగౌడ్ సంబంధిత అధికారులను కోరారు.

## నేడు గరిడేపల్లిలో విద్యుత్ వినియోగదారలకు గ్రీవెన్స్‌డే

గరిడేపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండల కేంద్రమైన గరిడేపల్లిలో విద్యుత్ వినియోగదారులకు సబ్‌స్టేషన్‌లో గ్రీవెన్స్‌డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహిస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ రావిరాల నగేష్ గురువారం విలేకరులకు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గరిడేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు గ్రీవెన్స్‌డే ని ర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈగ్రీవెన్స్‌డే సందర్భంగా డివిజన్, మండల, జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ వినియోగ దారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తారని తెలిపారు. ఈఅవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రమణమ్మకు నివాళులు అర్పించిన ఉషయ్య

నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని శేరుబావి గూడెం గ్రామానికి చెందిన అలుగు బెల్లి రమణమ్మ అనారోగ్యంతో అకాల మరణం చెందగా గురు వారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆమె పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ మనోధైర్యాన్ని కల్పించారు.కార్యక్రమంలో యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్‌రెడ్డి, శేరుబావిగూడెం ఉపసర్పంచ్ బత్తుల జలంధర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పబ్బతి రెడ్డి సంతోష్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మర్రి నరేష్, వార్డు సభ్యులు చిక్కుల శివ, నంద్యాల మధు, వనం శ్రీను, అలుగుబెల్లి బుచ్చిరెడ్డి, దేవ వెంకట్ రెడ్డి వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకేపల్లి సర్పంచ్ అవినీతిపై చర్యలు తీసుకోవాలి

మర్రిగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

మండలంలోని వెంకేపల్లి గ్రామ సర్పంచ్ కొర్రా శ్రీనివాస్ నాయక్ గ్రామ పంచాయితీ నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామ ఉపసర్పంచ్ బొల్లేపల్లి ఇందిరమ్మ యాదయ్య, వార్డు మెంబర్ గిరి యల్లమ్మ యల్లయ్య, టీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎసికె రఫీక్, జిల్లా అధికారులను కోరారు. గురువారం మండల కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో పాత మరుగుదొడ్ల నిర్మాణంలో కొత్త బిల్లులు చేయించాడని, అక్రమంగా ఎర్త్ మూవర్ బిల్లులు సమకూర్చా రన్నారు. సంబంధిత ప్రభుత్వ అధికారులు సైతం సర్పంచ్‌తో కుమ్మక్కై ఎంబిలు, రికార్డులు చేయించి అక్రమాలకు పాల్పడినట్లు సర్పంచ్‌పై వారు ఆరో పణలు చేశారు. గత ఆరు నెలలుగా సర్పంచ్ అవినీతి బాగోతంపై జిల్లా కలెక్టర్, డిపివో, ఎంపిడివో, ఎంపీవోలకు కూడా ఫిర్యాదు చేశామని తెలి పారు. అధికారులు మాత్రం సరైన విచారణ జరపకుండా ఎలాంటి నివేదికల సారాంశాన్ని గ్రామ ప్రజలకు వివరించకుండా కప్పి పుచ్చుకుంటున్నారన్నారు. ఈ అవినీతిపై గ్రామంలో తక్షణమే సమగ్ర విచారణ జరపకపోతే భారీ ఎత్తున స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

## వైకుంఠ ఏకాదశి రోజున నరసింహుని కళ్యాణోత్సవం

నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త



మండలంలోని మాండ్ర గ్రామ శివారులో నెలవై ఉన్న స్వయంభువు శ్రీ ఉత్తరగిరి కరుణా లక్ష్మీ నరసింహ్మస్వామి వారి కళ్యాణోత్సవం ఈ నెల 23న వైకుంఠ ఏకాదశి రోజున నిర్వహించ బడుతుందని ఆలయ ప్రధానార్చకులు ఉత్తరపల్లి నర్సింహ్మ చార్యులు తెలిపారు.కాగా ఎటువంటి కనీస వసతులు లేని కారణంగా స్వామి వారు నెలవై ఉన్న నార్లగుట్ట మీదికి ఆయన తన స్వంత నిధులు మరియు దాతల సహకారంతో సేకరించిన నిధులతో చేపడుతున్నారు. భక్తులు గుట్టపైకి రావడానికి వెసులు బాటు కల్పించడానికి అక్కడ అడ్డంగా ఉన్న రాతి గుండ్లను పగలగొట్టి దారి చేస్తున్నారు. ఘాట్‌రోడ్డుపై కి దారి చేస్తున్న సమయంలో స్వామి వారి స్వయంభువుగా నెలవైఉన్న గుట్ట దేరం నుండి చూస్తే ఉగ్రనారసింహునిగా దర్శనమివ్వడం భక్తులను ఆశ్చర్యానందాలకు గురిచేస్తుంది.భక్తులు స్వామి వారి ఆలయ అభివృద్ధికి ఆర్థికంగా హార్థికంగా తమతోచిన విధంగా సహాయ సహకారాలను అందించి ముందుకు రావాలని అర్చకులు కోరారు.ఈ నెల 23న స్వామి వారి కళ్యాణోత్సవానికి భక్తులు, మహిళలు, మాలాధారణ స్వాములు అధిక సంఖ్యలో తరలిరావాలని ఆయనన కోరారు.మరిన్ని వివరాలకు ఆలయ అభివృద్ధిని చేపడుతున్న దాతలు కుందూరి మోహన్ రెడ్డి, బైరోజు సైదాచారి 9394766129,9652268334 నెంబర్లపై సంప్రదించాలని కోరారు.

## డబుల్ రోడ్డు పనులను త్వరగా పూర్తి చేయాలి

...తెలంగాణ ఉద్యమకారుడు సురేందర్‌రెడ్డి

చండూరు,21డిసెంబర్,ప్రభాతవార్త:



చండూరు నుండి తాస్కాని గూడెం రోడ్డు పనులు చేపట్టాలని , మండలంలోని వివిధ గ్రామాల రహదారుల డబుల్‌రోడ్డు పనులు త్వరగా చేయాలని తెలంగాణ ఉద్యమకారుడు కళ్లె సురేందర్‌రెడ్డి జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కోరారు.బంగారి గడ్డనుండి గట్టుప్పల్ మీదుగా డబుల్ రోడ్డు వేయాలన్నారు. అదేవిదంగా గుండ్రపల్లి, పోచం పల్లి, ములకలపల్లి చౌరస్తావరకు డబుల్ రోడ్డు వేసినట్లైయితే ఈ రహదారి గుర్రంపోడ్ వరకు వెళుతుందని ప్రయాణికులకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. గుండ్రవల్లినుండి గానుగుపల్లి, చిన్నమాందాపురం గ్రామాలను కలుపుతూ వేస్తే నాంపల్లికి వెళ్లడాని అనువుగా ఉంటుందని , బంగారుగడ్డ నుండి నాంపల్లికి డబల్‌రోడ్‌కు మోక్షం కల్పించాలని ఆయన మంత్రిని కోరారు.జిల్లా మంత్రి త్వరగా నిర్ణయం తీసుకుని ప్రయాణికుల సౌకర్యార్థం ఆయా గ్రామాలకు డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయన కోరారు.

## గట్లమల్లేపల్లివద్ద అదుపుతప్పి ఆటో బోల్తా, పలువురికి గాయాలు

...ఒకరి పరిస్థితి విషమం

నాంపల్లి,21డిసెంబర్,ప్రభాతవార్త:





గుర్రంపోడ్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన ఆటో పదిమంది ప్రయాణికులతో వెళుతున్న ఆటో అదుపుతప్పి ప్రమాదానికి గురైన సంఘ టన నాంపల్లి మండలంలోని గట్లమల్లేపల్లి గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్రం పోడ్ మండలం పాల్వాయి గ్రామానికి చెందిన పది మంది గ్యాస్ లబ్దిదారులు కలిసి ఇటీవల ప్రభుత్వం 500ల గ్యాస్ కొరకు ఎకెవైసి చేసుకోవడానికి నాంపల్లి గ్యాస్ ఏజెన్సీ వద్దకు వచ్చారు.తిరిగి పాల్వాయి గ్రామానికి వెళుతున్న క్రమంలో గట్లమల్లేపల్లి గ్రామశివారులో ఈ ప్రమాదం జరిగినట్లు తెలిపారు. అతివేగమే ప్రమాదానికి కారణమని తెలిపారు. ప్రమాదంలో ఒక వ్యక్తికి కాలు విరగగా, పలువురికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను దేవరకొండ హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం అంబులెన్స్‌లో తరలించారు.

## నాణ్యతలో లోపాలు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవు

నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రైతులకు అందించే విత్తనాలు మరియు ఎరువుల నాణ్యతలో ఎటువంటి లోపాలను గమనించిన వారిపై శాఖాపరమైన కఠిన చర్యలు ఉంటాయని జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ హెచ్చరించారు.గురువారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలోని రైతుల వేదిక ప్రాంగణంలో మండలంలోని వ్యవసాయ అధీకృత డల్లర్లందరికీ ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.రైతులకు అందించాల్సిన విత్తనాలు మరియు ఎరువుల విక్రయాల విషయంలో పాటించవలసిన నియమాలు, విధి విధానాలపై సలహాలు సూచనలను అందించి నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ పడేది లేదని అన్నారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గిరిప్రసాద్, వ్యవసాయ ఉత్పత్తుల అధీకృత డీలర్లు తదితరులు పాల్గొన్నారు.



# గంజాయి, మత్తు పదార్థాల పట్ల అవగాహన సదస్సు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



గంజాయి, మత్తు పదార్థాల పట్ల కళాశాల విద్యార్థులకు ఎస్ఐ విజయేందర్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జగదీష్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. చిన్న వయస్సులోనే ఆల్కహాల్, డ్రగ్స్‌కు అలవాటు పడితే మానసిక ఎదుగుదల మందగించి దేనిపైనా ఆసక్తి ఉండకుండా చిరాకు పడుతూ పిచ్చిగా ప్రవర్తిస్తారని అన్నారు. యువత దేశ సంపద అని, గంజాయి, డ్రగ్స్ కారణంగా నిర్వీర్యమయ్యే అవకాశం ఉందని అన్నారు. డ్రగ్స్ ఉపయోగించడం వలన ఆరోగ్యపరంగా నష్టపోవడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడుతాయని, తమపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలని తుడిచేసి, వారి క్షోభకు కారకులు అవుతున్నారని, యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారుతున్నారని, డ్రగ్స్, గంజాయికి బానిసై వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు. ఎవరైనా గంజాయి అమ్మితే ఉపేక్షించేది లేదని, కఠిన శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు. గంజాయి అమ్మేవారి పట్ల తగిన సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని, యువత గంజాయి అమ్ముతూ పట్టుబడితే ప్రభుత్వ ఉద్యోగాలకు అనర్హులని తీవ్ర నేరంగా పరిగణించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ జగదీష్, ఎస్ఐ విజయేందర్, ఎస్ఐ వినీత, పోలీస్ సిబ్బంది, కళాశాల టీచర్స్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# సింగరేణిలో అవినీతి అంతం కావాలంటే సిఐటియుని గెలిపించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణిలో అవినీతి అంతం కావాలంటే గుర్తింపు సంఘం ఎన్నికల్లో సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ఎంప్లాయిస్ యూనియన్‌ను గెలిపించాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ కార్మికులను కోరారు. జిడికె 11ఎ గనిపై గురువారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్ర కార్మికులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు అయిన, క్యాంటీన్‌లో నాణ్యమైన ఆహారం, పరిశుభ్రత లేదని, వస్తువులు పెట్టుకోవడానికి లాకర్లు లేక చెట్ల కింద సైకిల్ షెడ్ల కింద కార్మికులు పెట్టెలు పెట్టుకోవడం బాధాకరమని అన్నారు. ప్రతి కార్మికునికి లాకర్ సదుపాయం కల్పించాలని కోరారు. సింగరేణి కార్మికుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం సిఐటియుతోనే సాధ్యమని, ఈ సారి జరిగే గుర్తింపు ఎన్నికల్లో ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆరెపల్లి రాజమౌళి, అన్నం శ్రీనివాస్, మండే శ్రీనివాస్, మేదరి సారయ్య, ఆసరి మహేష్, నామని బిక్షపతి, రఘువరన్, గజేందర్, దాసరి సురేష్ తదితరులున్నారు.



# హైకోర్టు తీర్పు గని కార్మికుల విజయం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఎన్నికలపై హైకోర్టు ఇచ్చిన తీర్పు గని కార్మికుల విజయమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోశంలు అన్నారు. గురువారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల కోసం ఏడాదిగా జరుపుతున్న న్యాయ పోరాటానికి ఈ రోజు విజయం దక్కిందని, ఇది గని కార్మికుల విజయమని అభివర్ణిస్తూ ఉన్నత న్యాయస్థానానికి ధన్యవాదాలు తెలిపారు. దీక్షతో ముందుకు సాగుతున్న చారిత్రాత్మకమైన సంఘమైన ఎఐటియుసి గెలిస్తేనే కంపెనీ రక్షణ, కార్మికుల హక్కుల పరిరక్షణ సాధ్యమని అన్నారు. ఈ సారి జరిగే గుర్తింపు సంఘం ఎన్నికల్లో నక్షత్రం గుర్తుపైన అధిక సంఖ్యలో ఓట్లు వేసి భారీ మెజారిటీతో ఎఐటియుసిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైవి.రావు, రంగు శ్రీనివాస్, బోగ సతీష్‌బాబు, ఎస్.వెంకట రెడ్డి, సిద్ధమల్ల రాజు, మానాల శ్రీనివాస్, కె.శ్రీనివాస రావు, ఎవిఎస్ ప్రకాష్, కన్నం లక్ష్మినారాయణ, పెరుమాండ్ల రమేష్ గౌడ్, సిపిఐ నాయకులు గౌతం గోవర్ధన్, కనకరాజు, తాళ్లపల్లి మల్లయ్య తదితరులున్నారు.

# ఐఎన్‌టియుసిని భారీ మెజారిటీతో గెలిపించండి

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఈ సారి జరిగే సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో గడియారం గుర్తుకు ఓటు వేసి ఐఎన్‌టియుసిని భారీ మెజారిటీతో గెలిపించాలని యూనియన్ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కోరారు. సింగరేణి ఆర్జీ 1 ఓసిపి 5లో గురువారం జరిగిన గేట్ మీటింగ్‌లో ఆయన మాట్లాడారు. కెసిఆర్‌పైకి చూడ కొట్లాడుతూ పార్లమెంట్‌లో మోడీ ప్రవేశ పెట్టిన అనేక చట్టాలు ఎంఎండిఆర్ యాక్ట్‌కు, నోట్ల రద్దుకు, జిఎస్‌టి అమలుకు, రైతు చట్టాలకు మద్దతు ఇస్తూ స్వలాభంకోసం ఆలోచి స్తూ రాష్ట్ర ప్రయోజనాలను తుంగలోకి తొక్కాడని, అలాగే సింగరేణికి రావాల్సిన 29వేల కోట్లను విడుదల చేయలేదని అన్నారు. కేడర్ స్కీం సరికావాలన్న, షెడ్లలు గతంలోలాగా అమలు కావా లన్న, మారుపేర్ల సవరణలు, మెరుగైన జీత భత్యాలు రావాలన్న, చివరగా సింగరేణి బ్రతకలాంటే అనుభవం ఉన్న నాయకత్వం ఐఎన్‌టియుసిని గెలిపించాలని కోరారు. నాయకులు ధర్మపురి, ఆరెపల్లి శ్రీనివాస్, ఎట్టం క్రిష్ణ, బూర జగన్, నీరటి సాగర్, గుండేటి శ్రీనివాస్, ఎదులాపురం శ్రీని వాస్, ఉడుత నాగరాజు, దేవేంద్ర చారి, పోలు మహేష్‌బాబు తదితరులున్నారు.

# ఇష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్

కాల్వశ్రీరాంపూర్, ప్రభాతవార్త.



పాఠశాల పిల్లలు పాఠ్యాంశాలను ఇష్టపడి చదివితేనే వారికి ఉజ్వల భవిష్యత్ ఉంటుందని శ్రీరాంపూర్ ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి సిరిమల్ల మహేష్ అన్నారు. కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి జగదీశ్వర్ అనే విశ్రాంత గణిత ఉపాధ్యాయుడు తన తల్లి గంగిశెట్టి మధురమ్మ జ్ఞాపకార్థం గురువారం మండలంలోని ఐదు ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు 215 మందికి పరీక్ష ప్యాడ్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథుల ఎంఈవో ఆరెపల్లి రాజయ్య, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి సిరిమల్ల మహేష్ చేతుల మీదుగా వాటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పెగడపల్లి, శ్రీరాంపూర్, కూనారం, కేజీబీవి, ఆదర్శ పాఠశాల, ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎల్.సత్యనారాయణ రావు, నరెడ్ల సునీత, ఎస్.మహేష్, ఎ.శ్రీదేవి, శ్రీనివాస్, ఈర్ల సమ్మయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ జిల్లా అధ్యాపకుల సంఘం అధ్యక్షులుగా జగన్

చందుర్తి, ప్రభాతవార్త.



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్సీ, ఎస్టీ లెక్చరర్ల (అధ్యాపకుల) సంఘం అధ్యక్షులుగా పోలెపాక జగన్ ఎన్నికయ్యారు. గురువారం జరిగిన ఎస్సీ, ఎస్టీ అధ్యాపక సంఘం ఎన్నికల్లో జగన్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి రవి అధ్యక్షతన ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన జగన్ మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని అన్నారు. జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన జగన్‌ను చందుర్తి కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# ఎస్ఎఫ్ఐ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఎస్ఎఫ్ఐ జిల్లా 3వ మహాసభలు ఈ నెల 19, 20 తేదీలో జరిగాయి. ఈ మహా సభలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉపాధ్య క్షులు శనిగరపు రజనీ కాంత్ హాజరయ్యారు. ఈ మహాసభల్లో భాగంగా జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ నూతన కమి టీలో 15 మందిని ఎన్నిక చేశారు. ఇందులో ప్రధానంగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా ఆర్ల సందీప్, జిల్లెల ప్రశాంత్‌లు, ఉపాధ్యక్షులుగా ఎరుకల సాగర్ ఎన్నికయ్యారు.

# బడీడు పిల్లలు బడిలోనే ఉండాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విద్యాశాఖలో పని చేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌ల ఆధ్వర్యంలో బడి బయటి పిల్లలను బడిలో చేర్పించేందుకు సర్వే జరుగుతుందని పెద్దపల్లి క్లస్టర్ సిఆర్‌పి బాలసాని వెంకటేశం తెలిపారు. ఇందులో భాగంగా గురువారం పెద్దపల్లి బందారికుంటకు చెందిన తల్లిదండ్రులు లేక, చదువుకు దూరమైన ఎండి.సాధిక్ పాషాను గుర్తించి, రంగంపల్లిలోని అర్బన్ రెసిడెన్సీ పాఠశాలలో చేర్పించినట్లు తెలిపారు. గత వారం రోజులుగా జరుగుతున్న సర్వేలో 8 మందిని గుర్తించి, ఆరుగురిని ఆయా పాఠశాలల్లో చేర్పించడం జరిగిందని, మిగతా విద్యార్థులతోపాటు వారి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ నిర్వహించి, ఉన్నతాధికారుల సహకారంతో వారిని కూడా పాఠశాలలో చేర్పించడం జరుగుతుందని తెలిపారు.

# ఎల్ఓసి అందజేత

పాలకుర్తి, ప్రభాతవార్త.

పాలకుర్తి మండల కేంద్రానికి జి.పుష్ప చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన 2.50లక్షల రూపాయల ఎల్ఓసిని గురువారం అందజేశారు. చికిత్స కోసం ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందజేయాలని మంత్రి శ్రీధర్‌బాబును కోరగా, సిఎం సహాయ నిధి నుంచి ఆయన 2.50లక్షల ఎల్ఓసిని మంజూరు చేయించగా, ఈ ఎల్ఓసిని బాధితురాలి భర్త జి.శంకర్‌కు అందజేశారు.

# రామగుండంలో పవర్ స్టేషన్‌ను పునరుద్ధరణ చేయండి

- సహజ వనరులున్న దగ్గర 2000 మెగవాట్ల కేంద్రం ప్రారంభించండి
- అసెంబ్లీలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



సహజ వనరులు పుష్కలంగా ఉన్న రామగుండంలో విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ప్రారంభించాలని రామగుండం ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ రాష్ట్ర అసెంబ్లీలో కోరారు. గురువారం జరిగిన శాసన సభలో పాల్గొన్న ఆయన మాట్లాడారు. దక్షిణ భారత దేశానికి వెలుగులు పంచుతున్న రామగుండంలో మరో పవర్ స్టేషన్ ప్రారంభించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర శాసన సభలో విద్యుత్‌పై జరిగిన చర్చ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే సభాపతి నుంచి అనుమతి పొంది మక్కాన్‌సింగ్ మాట్లాడారు. నిజాం కాలం నాడు నిర్మించిన బి పవర్ స్టేషన్‌ను మరమ్మత్తులు చేసి ప్రస్తుతం 2000 మెగవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగిన క్రిటికల్ యూనిట్ ప్రారంభించాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ పాలనలో మాంచెస్టర్ సిటీ ఆఫ్ ఇండియా రామగుండం మసక బారిందని అన్నారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో బంగారు తెలంగాణ అని పేరు చెప్పి రామగుండాన్ని బూడిద గడ్డగా మార్చారని ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులను విమర్శించారు. ఇవాళ రామగుండం ప్రాంత ప్రజలందరి ప్రగాఢమైన కోరిక ఏంటంటే జెన్‌కో పవర్ ప్లాంట్‌ను విస్మరించాలని, ఇక్కడే వందల ఎకరాల భూములు ఉన్నాయని, నీరు ఉందని, బొగ్గు, వనరులున్నాయని, కరెంట్ తయారీకి కావాల్సిన వసతులన్ని ఇక్కడే ఉండగా, ఎక్కడో సుదూర ప్రాంతంలో అందనంత ఎత్తుకు ఉన్నటువంటి భూముల ధరలతో నీరు లేకున్న, బొగ్గు లేకున్న యాదాద్రిలో పవర్ ప్లాంట్‌ను నిర్మించిన నేడు ఆర్థిక భారంతో సతమతమవుతున్న సందర్భంలో రామగుండంలో అన్ని సౌకర్యాలు ఉండగా, కూడా గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో నేడు పూర్తి అంధకారంతో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితులను గమనిస్తున్నామని అన్నారు. నేడు అసెంబ్లీ సాక్షిగా రామగుండం పారిశ్రామిక ప్రాంత సమస్యపై గళమెత్తి రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ స్పీకర్ ద్వారా డిప్యూటీ సిఎం, ఇంధన శాఖ మంత్రి బట్టి విక్రమార్కకు ఈ సందర్భంగా తెలిపారు. త్వరలోనే రామగుండం ప్రాంతంలో సుమారు 2000 మెగవాట్లతో నూతన ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తే మళ్లీ రామగుండం ప్రాంతానికి పునర్ వైభవం వస్తుందని, అలాగే అక్కడున్నటువంటి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని ఈ సందర్భంగా సభాముఖంగా సభాపతి ద్వారా ఇంధన శాఖ మంత్రికి శాసన సభలో మక్కాన్‌సింగ్ తెలిపారు.

## నిరసన తెలిపిన బీజేపీ నాయకులు

కోరుట్ల, ప్రభాతవార్త



ఉపరాష్ట్రపతిని అవమానించిన ఇండియా కూటమి ఎంపీ తీరుకు నిరసనగా బీజేపీ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో స్థానిక కార్గిల్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశానికి చిరకాలం పాటూ పాలించిన పార్టీ రాజ్యసభ చైర్మెన్ వ్యవస్థను దారుణంగా అవమానించడం సిగ్గు చేపట్టన్నారు. విపక్ష సభ్యులు తమ ప్రవర్తనతో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగ వ్యవస్థను దారుణంగా హేళన చేశారని మండిపడాడరు. ఈచర్యతో విపక్ష ఇండియా కూటమి సంస్కార రాహిత్యం అట్టడుగుకు దిగజారిందన్నారు. ప్రజాస్వామిక విలువల పరిరక్షకుడినని చెప్పుకునే రాహుల్ తీరు ప్రజాస్వామ్యానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజలకు, దేశానికి సిగ్గు చేటంటూ అని ఆక్షేపించారన్నారు. భారత ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మెన్ జగదీశ్ దన్ఖడ్‌ను అనుమానించిన త్రుణమూల్ కాంగ్రెస్ రాజ్యసభ సభ్యుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతుగంటి శ్రీనివాస్, పీసరి నర్సయ్య, ఇందూరి తిరుమలవాసు, సుదవేనిమహేష్, ఆకుల రంజిత్,. విజయ్, ధనుంజయ్, వెంకటేష్, రాజేందర్, సాయిచంద్, రాజేందర్, నారాయణరెడ్డి, అశోక్, శ్రీనివాస్, ఓంప్రకాశ్, ఆంజనేయులు, గంగాధర్, సంతోష్, నరేష్, శ్రవణ్, తాహీర్, శ్రీను, సాయికుమార్, నగేష్, రాజశేఖర్, దుర్గాప్రసాద్, రమణ, చాంద్‌పాషా, గోపాల్, శంకర్‌లు పాల్గొన్నారు.

### కథలాపూర్‌లో....

కథలాపూర్: రాజ్యాంగ బద్దంగా పదవులు స్వీకరించిన ఉప రాష్ట్రపతిపై ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు కంటె సత్యనారాయణ ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంద్ర విజయ్‌రావు, రాచమడుగు, వెంకటేశ్వర్‌రావు, మారుతి, ప్రతాప్, ప్రవీణ్, మహేష్, గణేష్, సత్యం, మీన్‌రెడ్డి, నవీన్, ప్రణీత్‌గౌడ్, రణదీర్, లింగారెడ్డి, రాజాగౌడ్, ప్రమోద్‌లు పాల్గొన్నారు.

## శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో మహా అన్నదాతలకు ఘన సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీజ్ఞానసరస్వతీ, శనేశ్వర, శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో ప్రతి సంవత్సరం అయ్యప్ప జాతరలో మహా అన్నప్రసాద వితరణకు క్వింటాల్ బియ్యం ఇస్తున దాతలందరికీ శ్రీఅయ్యప్ప స్వామి ఆలయ అడ్‌హక్ కమిటీ పక్షాన ఘనంగా సన్మానించారుద. ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణగురుస్వామి మాట్లాడుతూ ఆలయ ప్రతిష్టను, ఆలయ ప్రతిష్టింప చేసిన రోజు నుండి ఈ రోజు వరకు ఏ విధంగా ఆలయం అభివృద్ధి బాటలో నడిచిన విషయాలను, ప్రతి సంవత్సరం ఆలయ అభివృద్ధిలో ప్రత్యేక పాత్రను పోషిస్తున్న దాతలకు అయ్యప్పస్వామి ఆశీస్సులుండాలన్నారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అడ్‌హక్ కమిటీ సభ్యులు, ఆలయ నిర్వాహణ కమిటీ సభ్యులు, స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాత్రేయ స్వామి పారాయణ మహాయజ్ఞం ప్రారంభం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసాయిబాబా ఆలయంలో శ్రీదత్తాత్రేయ పారాయణ మహాయజ్ఞం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలో పారాయణం మొదటిరోజు గణపతిపూజ, పుణ్యాహవచనం, గోపూ కంకణదారణ, అష్టోత్తర శతకలశ స్థాపన, అనఘాష్టమీ వ్రతం, దత్తాత్రేయ స్వామి విశేష అభిషేకం, దత్తహోమం నిర్వహించారు. ఈ దత్తాత్రేయ పారాయణంలో సుమారు 108మంది భక్తులు పాల్గొని పారాయణం చేయగా, పారాయణ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్చకులు వినయ్‌శర్మ మాట్లాడుతూ దత్తాత్రేయ స్వామి అందరికీ ఆది గురవని, ఈ పారాయణం చేయడంతో జీవతాలు వెలుగులు నింపుతాయన్నారు. శ్రద్ధగా వారం రోజుల పాటూ పారాయణం చేస్తూ నిత్యజీవితంలో కూడా ఆచరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ అనూష, నిర్వాహకులు రజినీకాంత్, రంజిత్, చిదురాల భూమయ్య, విద్యాసాగర్, కోటగిరి నాగభూషణం, అర్చకులు రమేష్‌శర్మలతో పాటూ పలువురు అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అట్లాస్ బుక్‌ల అందజేత

రాయికల్, ప్రభాతవార్త



మండలంలోని రామాజీపేట్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన దుగ్యాల శ్రీనివాస్‌రావు పెన్నులు, రాయల్ అట్లాస్‌బుక్‌లను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గజ్జెల నరేందర్ మాట్లాడుతూ పాఠశాలకు దాతల సహకారం మరువలేనిదని, అభినందనీయమన్నారు. విద్యార్థులు విద్యను అభ్యసించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని, జాతీయ భావాలు కలిగిన దేశం గర్వించే విధంగా ఉత్తమ పౌరులుగా ఎదుగాలని దాతలు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌యూటీఈపీటీ జిల్లా కార్యదర్శి వేల్పుల స్వామి, తెనుగు రమేష్, సతీష్‌కుమార్ అంజుంబేగం, ప్రతాప్‌రెడ్డి, శేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డ్రెస్‌ల పంపిణీ

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామంలో చిట్నేని మాధవి వెంకటేశ్వర్ రావుల గురువు శ్రీ శివ నందమూర్తి జన్మదినం సందర్భంగా వారి ట్రస్ట్ ద్వారా డ్రెస్సులను అందజేశారు. ట్రస్ట్ చైర్మన్ విద్యా సాగర్ రావు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 12 మంది చిన్నారి విద్యార్థులకు డ్రెస్సులను అందజేయగా, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొమ్మెట రాజమల్లు, ఆ డ్రెస్సులను విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలోకూడా గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడంతోపాటు నిరుపేద యువతుల వివాహాలకు పుస్తె మట్టెలు, నిత్యవసర సరుకులు, చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తూ ఎంతో అండగా ట్రస్ట్ నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జ్యోతి ఎల్లం, మాజీ సర్పంచ్ దేవయ్య, స్కూల్ చైర్మన్ చలివేరి స్వామి, మాధవ రెడ్డి, బాపు రెడ్డి, అమర్, సతీష్, బాల్ రెడ్డి, పోచయ్య, లింగం, కొమురయ్య, ప్రధానోపాధ్యాయులు రాజన్న, టీచర్‌లు, విద్యార్థినీ, విద్యార్థులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు గురువుకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ట్రస్ట్ యాజమానికి ధన్యవాదాలు తెలిపారు.






**జమకు నోచుకోకుండానే తిరిగి వెళ్ళిన కోట్లాది రూపాయలు**

**దాటవేత ధోరణి అవలంబిస్తున్న బ్యాంకులు**

**నయా సర్కార్‌పై ఆశలు పెంచుకున్న కర్షకులు**

# సాంకేతిక చిక్కుల్లో అన్నదాతలు విలవిల

**గుండాల, ప్రభాతవార్త :** సాంకేతిక చిక్కుల్లో చిక్కి అన్నదాతలు విలవిలలాడుతున్నారు. ఫలితంగా రుణమాఫీ నిధుల సాయం పొందకుండా పోతున్నారు. ఇదిలా ఉండగా గతంలో పంట రుణాలు పొందిన రైతుల సేవింగ్ ఖాతాల్లో రుణమాఫీ నిధులు జమ చేస్తే ఎటువంటి ఇబ్బందులు తలెత్తలేదు. కాగా ప్రస్తుతం రుణమాఫీ నిధులను పంట రుణాలు పొందిన రైతులు అప్పు ఖాతాల్లో నేరుగా జమ చేసేలా నిబంధనలు ఉండడంతో తీవ్ర గందరగోళానికి దారి తీస్తుంది. ఫలితంగా వచ్చిన రుణమాఫీ నిధులు పొందడానికి అన్నదాతలు హరిగోసలు పడుతున్నారు. గతంలో పంట రుణాలు పొంది ప్రభుత్వం నిర్దేశించిన రుణమాఫీ జాబితాలో పేర్లు ఉండి తమ కుటుంబాల నిమిత్తం పంట రుణాలు తిరిగి చెల్లించిన రైతులు ఖాతాలో తిరిగి రుణమాఫీ నిధులు జమ చేసేలా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఆచరణలో మాత్రం బ్యాంకుల్లో పంట రుణాలు పొంది ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జాబితాలో పేర్లు ఉండి కుటుంబ అవసరాల నిమిత్తం సదరు పంటలు రుణాలను తిరిగి బ్యాంకుల్లో చెల్లించి పట్టదారు పాసు పుస్తకాలు పొందిన రైతులకు, మాఫీ నిధులు చెల్లిండానికి బ్యాంకర్లు సవా లక్ష కొర్రీలు పెడుతున్నారు. ఒక దశలో మీరు తీసుకున్న రుణం తిరిగి చెల్లించడంతో లోనన ఎకౌంట్ క్లోజ్ చేయడం జరిగిందని, ఫలితంగా సదరు నిధులు తిరిగి ప్రభుత్వానికి వెళ్ళినట్లు బ్యాంకర్లు తేల్చి చెప్పుతుండడంతో పలువురు రైతులునెత్తినోరు బాదుకుంటున్నారు. పంట రుణాలు చెల్లించిన ఏ ఒక్క రైతుకు రుణమాఫీ నిధులు తిరిగి చెల్లించిన దాఖలాలు లేవు. గడిచిన ఐదేళ్లలో రుణమాఫీ జాబితాలో పేర్లు ఉన్న అనేక మంది రైతులు క్రాఫ్ట్ లోన్లను రెన్యువల్ చేసుకున్నారు. ఇలా తరుచూ అప్పు ఖాతాలు మారినందన అనేక మంది రైతుల ఖాతాలో రుణమాఫీ నిధులు జమకు నోచుకోకుండానే ట్రెజరీకి కోట్లాది రూపాయలు తిరిగి వెళ్ళిన సంఘటనలు జిల్లాలో కోకొల్లాలుగా ఉన్నారు. వాస్తవంగా 2018 డిశంబర్ 11 లోపు రూ.1లక్ష పంట రుణాలు పొందిన రైతుల అప్పు ఖాతా వివరాలు ప్రభుత్వానికి నివేదిక రూపంలో బ్యాంకర్లు పంపించారు ఇలా ప్రభుత్వానికి నివేదికలు పంపించే సందర్భంలో ఒక అప్పు ఖాతాలు, ప్రస్తుతం బ్యాంకులో రైతులు కొనసాగిస్తున్న అప్పు ఖాతాలో మరోలా ఉండడంతో అనేక గందరగోళ పరిస్థితులకు దారి తీస్తున్నాయి. గుండాల మండలం కేంద్రంలో ఎస్‌బీఐ బ్రాంచ్ నుండి సుమారుగా 2 వేల మంది రైతులు రుణమాఫీ జాబితాలో ఉండి సుమారు రూ.7 కోట్ల నిధులు రుణమాఫీ కింద ప్రయోజనం పొందాల్సి ఉంది. అప్పుల ఖాతాలు మారడం, పంట రుణాలు పొందిన సందర్భంలో ఉన్న ఖాతాలు క్లోజ్ కావడం, పైగా అప్పు పొందిన ఖాతాలు జమకు నోచుకోకుండా కోట్లాది రూపాయలు తిరిగి ట్రెజరీకి వెళ్తుండడంతో ప్రభుత్వం నుండి సాయం పొందుదాం అనుకున్న కర్షకులకు తీవ్ర నిరాశే ఎదురవుతుంది. ఒక గుండాల ఎస్‌బీహెచ్ నుండి సూమరుగా 500ల మంది రైతులకు సంబంధించిన సుమారుగా రూ.కోట్ల నిధులు రైతుల అప్పుల ఖాతాలు క్లోజ్ చేసినందున తిరిగి ట్రెజరీకి వెళ్ళినట్లు తెలుస్తుంది. దశల వారీగారుణమాఫీ నిధులను విడుదల చేస్తున్నట్లు చట్టసభల్లో ప్రకటించిన నేపథ్యంలో అందుకు అనుగునంగా నాలుగు విడతల్లో రుణమాఫీ నిధులు విడుదల చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. కరోనా వైరస్ నేపథ్యంలో నిధులు లేమీ ఏర్పడడంతో రుణమాఫీ నిధులకు కొంత జాప్యం ఏర్పడిన మాట వాస్తవమేనని ప్రభుత్వ వర్గాలు స్పష్టంగా పేర్కొంటున్నాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో అప్పటి రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ఏకకాలంలో రూ.1లక్షలోపు పంట రుణాలు పొందిన రైతుల జాబితాల మేరకు ఆగష్టు 3న రుణమాఫీ నిధులను విడుల చేసింది. 2018 డిశంబర్ 11 లోపు పంట రుణాలు పొందిన రైతులు తిరిగి చెల్లించకపోవడంతో ప్రభుత్వం ప్రతి సీజన్‌లో పెట్టుబడి సాయం కోసం విడుదల చేసే రైతు బంధు నిధులను సైతం రైతులు తిరిగి పొందకుండా సదరు బ్యాంకర్లు ఖాతాలను ఫ్రీజింగ్ పెట్టి పంట రుణాలను దారి మళ్ళించిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇలా రైతులు పొందిన పంట రుణాలకు సరిపోయే నగదు వరకు ఖాతాలను ఫ్రీజ్ చేసిన బ్యాంకులు కనీసం రైతులకు సమాచారం ఇచ్చిన దాఖలాలు సైతం లేవు. కాగా వ్యవసాయ రైతాంగానికి చేయూత నివ్వాలనే బృహత్కర లక్ష్యంతో రాష్ట్రం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రుణమాఫీ పథకానికి శ్రీకారం చుట్టింది. రాష్ట్ర ఖజానాలో నిధులు లేమీ కొట్టుమిట్టాడుతున్న ఇచ్చిన మాట నిలబెట్టుకుని వ్యవసాయ రైతాంగానికి చేయూత ఇవ్వాలనే ఆకాంక్షతో మాజీ రాష్ట్ర ముఖ్య మంత్రి ఇచ్చిన ఆదేశాల మేరకు తక్షణమే రాష్ట్ర ఆర్థిక శాఖ అధికారులు రుణ మాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేసేందుకు నిధులను బ్యాంకర్ల వారీగా విడుదల చేసింది. ఇదిలా ఉంటే డిశంబర్ 11,2018లోపు రూ.1 లక్ష పంట రుణాలు పొంది తిరిగి చెల్లించని రైతుల ఖాతాల్లో లక్ష రూపా యల రుణమాఫీ నిధులను జమ చేస్తున్నట్లు స్పష్టంగా ఆదేశాలు జారీ చేశారు. మూతబడిన ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రూ.1లక్ష లోపు రుణమాఫీ డబ్బులు జమ అయ్యి సాంకేతికపర చిక్కులతో నేరుగా రైతులకు చేరట్లేదు. కొందరికి మూతబడిన ఖాతాల్లో డబ్బులు జమై నిధులు తిరిగి వెళ్ళిపోతుండగా ఇంకొందరికి డబ్బులొచ్చినట్లు సందేశాలొచ్చినా ఖాతాల్లో జమ కావట్లేదు. కొందరికి ఒకటి కంటే ఎక్కువ ఖాతాల్లో బకాయి లున్నాయని, మరికొందరికి ఫ్రీజ్ అయ్యాయని, ఇలా బ్యాంకర్లు అనేక కారణాలు చెబుతున్నారు. కొన్ని బ్యాంకులు మాఫీ డబ్బులు పాత బకాయిల కింద జమ చేసుకుని మిగిలిన డబ్బులే చేతికిస్తున్నారు. 2018 నాటికి రూ.1లక్ష లోపు పంట రుణం ఉన్న కొందరికి మాఫీ అమలు కాలేదు. సరైన అవగాహన, సమాచారం లేక అన్నదాతలు గందరగోళానికి గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గతంలో మాదిరిగానే రుణమాఫీ నిధులను పంట రుణాలు పొందిన రైతులు సేవింగ్ ఖాతాలో జమ చేసి అన్నదాతలను అక్కున చేర్చుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది. ఇప్పటికైనా నయా సర్కార్ రుణమాఫీపై స్పష్టమైన మార్గ దర్శకాలు జారీ చేసి బ్యాంకర్లు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా తమను అక్కున చేర్చుకుంటుందని పలువురు అన్నదాలు వెయ్యికళ్లతో ఎదురుచూస్తున్నారు.

## 23న కట్టంగూర్‌లో ముక్కోటి ఏకాదశి పూజలు

**తెల్లవారుజామున 5 గంటలకు ఉత్తర ద్వార దర్శనం**



**కట్టంగూర్,డిసెంబర్ 21, ప్రభాతవార్త :**ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈనెల 23 శనివారం రోజున స్థానిక శ్రీలక్ష్మీనారాయణ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి శ్రీరామడుగు శ్రీనివాసశర్మ తెలిపారు. 23వ తేదీ శనివారం తెల్లవారుజామున నాలుగు గంటలకు పూజా కార్యక్రమాలు ప్రారంభించి ఉదయం ఐదు గంటలకు ఉత్తర ద్వార దర్శనం. స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం ఉదయం 8 గంటలకు వార్షిక లక్ష్మీనారాయణ స్వామివారి ఏకాదశి మహాయజ్ఞ కార్యక్రమంలో భాగంగా 13వ ఏకాదశి యజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. గీతా జయంతిని పురస్కరించుకొని భగవద్గీత పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈపూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై లక్ష్మీనారాయణ స్వామి వారికృపకు పాత్రులుకావాలని కోరారు. పూజా, యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు ఆసక్తిగల భక్తులు తనను సంప్రదించాలని కోరారు.

## వైకుంఠ ఏకాదశి ఉత్సవాలకు ముస్తాబైన మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహాస్వామి ఆలయం

- కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి
- వైకుంఠద్వారం ద్వారా భక్తులకు దర్శనం ఇవ్వనున్న స్వామివారు
- ఉత్స వాలకు రానున్న భక్తులకు అన్ని ఏర్పాట్లు చేసిన పాలకవర్గంవారు



**మఠంపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త :** కోరిన కోర్కెలు తీర్చే కొంగు బంగారం మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయం వైకుంఠ ఏకాదశి ఉత్స వాలకు ముస్తాబైంది. ఈనెల 22, 23తేదీలలో జరగనున్న ఉత్స వాలకు తెలుగు రాష్ట్రాలనుండి స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు పాలకవర్గంవారు. ది.22 శుక్రవారం మార్గశిర శుద్ధదశమి సాయంత్రం నుండి ఉత్స వాలు ప్రారంభకానునాన్నయి. సాయంత్రం 5గం.లకు మంగళవాయిద్యం, శాస్త్రీయ సంగీతకచేరి, శ్రీలక్ష్మీనరసింహనామ సంకీర్తనము తదితర కార్యక్రమాలతో అర్చకులు ఉత్స వాలను శాస్రోక్తంగా ప్రారంభించనున్నారు. శనివారం వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయం తెల్లవారుజామున 3గంలకు ఆలయంలో ప్రాతఃకాలార్చన, శ్రీస్వామివారికి సుప్రభాతం, ధృవస్వామివారికి అభిషేకం, ప్రబోదినివేదన, మంత్ర పుష్పనీరాజనములు, ఉదయం 5గం.లకు శ్రీస్వామివారి వైకుంఠద్వారదర్శనం ద్వారా స్వామివారు భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. అనంతరం వేదమంత్ర పఠనంతో కొఠారు ప్రవేశం, నాదస్వరకచేరి, వైకుంఠ ఏకాదశిమహత్యం (పురాణకాలక్షేపం), బ్రహ్మశ్రీ సోమయాజుల లక్ష్మీనర్సింహశాస్త్రి, బ్రహ్మశ్రీ యడవెల్లి సత్యనారాయణశర్మ వారలచే, విజయవాడవారిచే అన్నమాచార్య సంకీర్తనలు, మధ్యాహ్నం 12గం.లకు ధృవచరిత్ర హరికథ కాలక్షేపం, మధ్యాహ్నం 1గంటకు ఆలయంలో శ్రీస్వామివారికి లక్ష ఆరెపత్రిపూజ, శ్రీస్వామివారి ఆలయప్రవేశం, మహానివేదన, నీరాజనమంత్రపుష్పాలు, తీర్థప్రసాద వినియోగం, హుజూర్‌నగర్ వారిచే భక్తిసంగీత కార్యక్రమం, దొంతగాని వెంకటేశ్వర్లు, టివి.ఆరి ట్రస్ట్ గుండ్లపల్లివారిచే శ్రీమట్టపల్లి చరిత్ర బుర్రకథ కాలక్షేపం తదితర భక్తిసంగీత విభావరి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. రెండురోజులపాటు జరగనున్న ఉత్సవాలకు రానున్న భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయపాలకవర్గంవారు క్యూలైన్ల ఏర్పాటు, కృష్ణానది స్నానఘట్టాల వద్ద భక్తులు స్నానాలు ఆచరించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు, ఆలయ పరిసరాలను అందంగా తీర్చిదిద్దినట్లు ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు తెలిపారు. ఉత్స వాలకు రానున్న భక్తుల కు ఏర్పాటుచేసిన ఆలయ ప్రాంగణంలో వివిధ కులాలకు చెందిన అన్నదాన సత్రాలలో ఉచిత అన్నదానం నిర్వహించేందుకు అన్నిఏర్పాట్లు చేశారు. ఆర్టీసి వారు నల్లగొండ, మిర్యాలగూడ, కోదాడ తదతర ప్రాంతాలనుండి రానున్న భక్తులకు ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేశారు. ఆంధ్ర ప్రాంతంనుండి పిడుగురాళ్ల, దాచేపల్లి బస్‌డిపోల నుండి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పోలీస్‌వారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్నిఏర్పాట్లు చేశారు.



# తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాలను వేగవంతం చేయాలి

## జిల్లా విద్యాధికారి అశోక్

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రభుత్వపాఠశాలలో విద్యార్థులకు సులభతరంగా నాణ్యతగా బోధించడానికి నిర్వహిస్తున్న తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాలను వేగవంతం చేయాలని జిల్లావిద్యాధికారి అశోక్ అన్నారు.ఆయన గురువారం నేరేడుచర్ల మండలంలోని దిర్శించర్ల,పాలకీడు మండలంలోని గుడుగుంట్ల పాలెం,పాలకీడు,జాన్‌పహాడ్‌గ్రామాల్లోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించిన సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.తొలిమెట్టు ఉన్నతి కార్యక్రమాల నిర్మాణం సక్రమంగాఉందని దీనిని మరింత వేగవంతం చేయాలని ఆయ



న సూచించారు.ఆయన వెంట మండల విద్యాధికారి చత్రునాయక్,ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు.

# నేడు విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌డే

## - ఏఈ శ్రీనివాస్

నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త

ఈనెల 22న విద్యుత్‌శాఖ ఆధ్వర్యంలో స్థానిక విద్యుత్ కార్యాలయంలో గ్రీవెన్స్‌డే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఈ శ్రీనివాస్ గురువారం తెలిపారు.ఉదయం 8గం.నుండి మధ్యాహ్నం 12గం.వరకునిర్వహించే ఈ కార్యక్రమానికి విద్యుత్‌శాఖకు సంబంధించి జిల్లా,డివిజన్ అధికారులు హాజరవుతారని విద్యుత్ వినియోగదారులు ఎటువంటి సమస్యలు ఉన్నా అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని తెలిపారు.

# వ్యవసాయ మోటార్లకు సరిపడా విద్యుత్ సరఫరా

## - విద్యుత్ అధికారి వెంకటేశ్వరరెడ్డి

మేళ్ళచెరువు డిసెంబర్ 21 ప్రభాతవార్త



స్థానిక విద్యుత్‌సబ్‌స్టేషన్‌లో గురువారం జరిగిన విద్యుత్ గ్రీవెన్స్‌డే,రైతుల సమావేశంలో విద్యుత్‌అధికారి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు,గృహ అవసరాలకు సరిపడా 24గంటలు మెరుగైన విద్యుత్ సరఫరా ఉంటుందని హామీ ఇచ్చారు.గ్రామాల్లో ఎవరికైనా విద్యుత్ సరఫరా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి వచ్చిన వెంటనే న్యాయం చేస్తామని అన్నారు.విద్యుత్ వినియోగదారుల నుంచి వచ్చిన దరఖాస్తులను తీసుకున్నారు.విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల విద్యుత ని అన్ని గ్రామాల విద్యుత్ సిబ్బంది,వినియోగదారులు పాల్గొన్నారు.

# కన్నులపండువగా తిరుప్పావడ సేవా ఉత్సవం

మేళ్ళచెరువు డిసెంబర్ 21 ప్రభాతవార్త



స్థానిక శ్రీగోదాభూనీళా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో,శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో గురువారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా తిరుప్పావడ సేవాఉత్సవం,శ్రీగోదాలక్ష్మి అమ్మవార్లకు సహస్రనామార్చనలు,స్వామివారికిపంచామృత అభిషేకవ ఖలు,సప్తహారతులు,వంగ ళహారతులతో నీరాజనాలు సమర్పణ,దైవనావ ఎస్మరణ,భజనలు,గుడిసేవలు కన్నులపండువగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో సుదర్శనం ప్రసాదాచార్యులు,మోహనకృష్ణమాచార్యులు,యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ,నల్లాన్‌చక్రవర్తుల వెంకటప్రసాదాచార్యులు,చెట్లూరి వాస దేవాచార్యులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గాదరి కిషోర్‌కుమార్ నోరు అదుపులో పెట్టుకోవాలి

శాలిగౌరారం 21 ప్రభాతవార్త



తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరి మండల కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బుధవారం మాట్లాడిన అహంకారపూరితమైన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని నోరు అదుపులో పెట్టుకోకుండా ఇష్టానుసారంగా మాట్లాడితే నియోజకవర్గ ప్రజలు తన్ని తరిమేస్తారని నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు గంధసిరి హరి నాగరాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ మీద మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తుంగతుర్తి నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించకుండా మధ్యంతర ఎలక్షన్లు వస్తాయని అనడం ఇది తుంగతుర్తి ప్రజల తీర్పును అవమానించడమేనని అన్నారు. మధ్యంతర ఎలక్షన్లు వస్తాయి అని మాట్లాడడం వెనక గాదరి కిషోర్‌కుమార్ కుట్రలేందో బహిర్గతం కావాలన్నారు. ఎమ్మెల్యే మందుల సామెల్‌కు ఏలాంటి హాని జరిగిన మాజీ ఎమ్మెల్యే ఆయన అనుచరులే బాధ్యత వహించాలన్నారు. ఎమ్మెల్యేపై ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి మాట్లాడితే గాదరి కిషోర్‌ని ఈ ప్రాంత పొలిమేరలు కూడా తాకనివ్వకుండా ప్రజలు బుద్ధి చెబుతారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# బంగారు తల్లి కానుక అందించిన సేవనాయక్

కొండమల్లేపల్లి 21 ప్రభాతవార్త



గుర్రపు తండా గ్రామపంచాయతీకి చెందిన రామావత్ చందు-ప్రియల కుమార్తె సాన్వికశ్రీకి రూ.1016 నగదును సేవనాయక్ అందజేశారు. అంతర్జాతీయ వహిళా దినోత్సవం సందర్భంగా గుర్రపు తండా గ్రామపంచాయతీ పరిధిలో అమ్మాయి కళ్యాణం చేసిన, అమ్మాయి జన్మించిన వారికి తన వంతుగా సహాయం చేస్తానని మార్చి 8వ తేదిన ప్రకటించిన విధంగా గుర్రపు తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు రామావత్ సేవనాయక్ సహాయం చేస్తున్నారు.

# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి

ఆలేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:



ఆలేరు మండల కేంద్రంలోని కొలనుపాక గ్రామంలో గురువారం రోజున రుద్దూరు కొమురయ్య అనే పాడి రైతు వ్యవసాయ బావి వద్ద ఆవు మేస్తుండడంతో దగ్గర ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ని తగలడంతో అక్కడికక్కడే మృతి చెందిందని స్థానికులు తెలిపారు. సుమారు లక్ష రూపాయలు విలువ ఆవు మృతి చెందడంతో రైతులబోదిలో అంటూ కన్నీటి పర్వతమయ్యారు. వెంటనే ప్రభుత్వం పాడే రైతు రైతును ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ఓటరు నమోదు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

పెద్దఅడిశర్లపల్లి,డిసెంబర్21,ప్రభాతవార్త:




18 ఏళ్లు నిండిన యువతి యువకులు ఓటర్లుగా పేర్లు నమోదు చేసుకోవాలని దేవరకొండ ఆర్డీవో శ్రీరాములు పేర్కొన్నారు.గురువారం నాడు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యలయంలో ఓటరు నమోదు కార్యక్రమంపై మండలంలోని బిఎల్‌ఓలకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు,ఈ సమావేశన్నికి ఆర్డీవో హాజరై 2023 అసెంబ్లీ ఎన్నికలలో జిల్లా కలెక్టర్ గారిచే ప్రశంసలు అందుకున్న పెద్దగట్టు బిఎల్‌ఓ ముత్యాలమ్మలను ఆర్డీవో,తహశీల్దార్‌లు ఆమెను శాలువాతో సత్కరించి అభినందించారు,అనంతరం ఆర్డీవో శ్రీరాములు మాట్లాడుతూ గ్రామాల్లో మృతి చెందిన వారి పేర్లను,వివాహం అయిన మహిళల పేర్లను సైతం ఓటర్ లిస్టు నుండి తొలగించాలని పేర్లలోని తప్పులను సవరించాలని,18 ఏళ్లు నిండిన యువతి,యువకులకు సంబందించిన పేర్లను నమోదు చేయాలని అన్నారు,ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ యువతి,యువకులకు ప్రజలకు ఓటు హక్కును వినియోగించుకునేలా గ్రామాలలో అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఏ ఎన్నికలైనా సజావుగా సాగాలంటే బిఎల్‌ఓలు కీలకంగా పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంటుందన్నారు,బిఎల్‌ఓలు అందురు మంచిగా పనిచేసి మండలాన్ని ముందుకు తీసుకవెళ్లాలని ఆయన కోరారు,ఈ కార్యక్రమంలశ్రీనివాస్‌రావు,రమేష్,శేఖర్,రాజశేఖర్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.శ్రీనివాస్‌రావు,రమేష్,శేఖర్,రాజశేఖర్,శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# యాసంగి పంటకు అరుతడి నీళ్లు విడుదల చేయాలి

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త

రబీ సాగుకు అరుతడి నీటిని సాగర్ ఎడమకాలువ ద్వారా విడుదల చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం నియె జాజక వర్గ పరిధిలోని దామ రచర్లలో ముఖ్యకార్యకర్తల సమావేశానికి హాజరై అయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్రం సమగ్ర అభివృద్ధి చెందే విధంగా నిర్ణయాలు, చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా నియో జకవర్గ స్థాయిలో అఖిలపక్ష సమావేశాలు ఏర్పాటు చేసి అందరి సలహాలు సూచనలు తీసుకొని ప్రభుత్వం పనిచేయాలన్నారు. సాగర్ అయకట్టు కింద యాసంగి పంటకు అరుతడి నీళ్ల విడుదల చేయాలని,సాగర్‌లో నీళ్ల లేకపోతే కర్ణాటక ప్రాజెక్ట్ ద్వారా అ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేసే ప్రయత్నాలు చేయాలని లేని పక్షంలో సాగర్ అయకట్టు కింద ఉన్న రైతులకు నష్టం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ సమావేశాలలో ప్రతిపక్ష పార్టీల సభ్యులను సుమారు 22మందిని ఏపక్ష దోరణిలో సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ రేపు ఇండియా కూటమి పిలుపులో భాగంగా జిల్లాలోని అన్ని మండల పట్టణ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, జిల్లా కమిటి సభ్యులు రవినాయక్, పార్టీ మండల కార్యదర్శి వినోద్‌నాయక్, సైదులు, సీనియర్ నాయకులు పాపానాయక్, ఎర్రానాయక్, కోటిరెడ్డి, ఖాజా, దయానంద్, సుబాని, కరీమున్నీసా తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన స్టీరింగ్ కమిటి మెంబర్‌గా రమేష్‌కుమార్

### -బిజెపి నాయకుల అధ్వర్యంలో రమేష్‌కుమార్‌కు ఘనంగా సన్మానం

మిర్యాలగూడ, డిసెంబర్ 21 ప్రభాతవార్త

ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన స్టీరింగ్ కమిటి సభ్యుడుగా ఎన్నికైన బిజెపి సీనియర్ నాయకుడు ఎడ్ల రమేష్‌కుమార్‌ను గురువారం బిజెపి నాయకులు ఘనంగా సన్మానించారు. పట్టణంలోని బృందావన్‌గార్డెన్‌లో నిర్వహించిన బిజెపి ముఖ్యకార్యకర్తల సమావేశంలో రమేష్‌కుమార్‌కు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే వారికి తప్పకుండా సరైన గుర్తింపు లభిస్తుందని, బిజెపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన విశ్వకర్మ యోజన పథకానికి అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రేపాల పురుషోత్తంరెడ్డి, స్టేట్ కౌన్సిల్ సభ్యులు కనపర్తి సత్యప్రసాద్, కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు సిహెచ్ సీతారాంరెడ్డి, బిజెపి కౌన్సిలర్ చిలుకూరి రమాదేవిశ్యామ్, దళితమోర్చా జిల్లా కార్యదర్శి మంద శివ, భరత్, సజ్జల నాగిరెడ్డి, పులి విద్యాసాగర్, జానకిరాంరెడ్డి, జంగిలి రవికుమార్‌యాదవ్, సత్యనారాయణ, సైదిరెడ్డి, నరేష్, సోములు తదితరులు పాల్గొన్నారు.



## సామాజిక తనిఖీకి సన్నద్ధం కండి: ఎంపిడిఓ జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త


ఉపాధి హామీ పథకంలో వివిధ గ్రామాల్లో చేపట్టిన పనులను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసేందుకు త్వరలో అడిట్ బృందాలు గ్రామాలు సందర్శించనున్నందున అన్ని రికార్డులను సిద్ధం చేసుకోవాలని మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర, సాంకేతిక సహాయకులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల ద్వారా వనరుల సృష్టి జరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించి పారదర్శకంగా పనులు చేపట్టాలన్నారు. అన్ని గ్రామపంచాయతీలలో వననర్సరీలకు అవసరమైన బ్యాగ్ ఫిల్లింగ్, నాణ్యమైన విత్తనాలను సిద్ధం చేసుకోవడంతో పాటు హరితహారంలో నాటిని మొక్కలను సంరక్షించుకోవాలని, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త వాటిని నాటాలన్నారు. మొక్కల సంరక్షణ బాధ్యత వనసేవకులు చేసే విధంగా పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది సమన్వయంతో వ్యవహరించి వాటి నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సమావేశంలో ఎంపిఓ టి.వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, ఈసి కళావతి, టెక్నికల్ టిఎలు రాజేశ్వరి, పురుషోత్తం, రేణుక, పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కిషోర్‌కుమార్ నోరు అదుపులో పెట్టుకో

తిరుమలగిరి 21 ప్రభాతవార్త

ఇంకా ఎమ్మెల్యే అనుకుని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న గాదరి కిషోర్‌కుమార్ నోరు అదుపులో పెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ శాఖ అధ్యక్షులు పేరాల వీరేష్ అన్నారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ బుధవారం జరిగిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ ఓటమిని జీర్ణించుకోలేక మతిభ్రమించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్‌పై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని లేకుంటే నియోజకవర్గానికి రాలేవని నల్గొండకే పరిమితం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. పది నెలల్లో ఎలక్షన్లు వస్తాయని అనటంలో అంతర్యమేమిటని ఎమ్మెల్యే సామెల్‌కు ఏం జరిగిన కిషోర్ పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని చెప్పారు. ఈ ప్రాంతంలో ఇసుక మాఫియా, హత్య రాజకీయాలు, భూ కబ్జాలు, నయీం ముఠాతో సంబంధాలు, దొంగనోట్ల వ్యవహారం, అక్రమ స్కాంలు రౌడీయిజం చేసిన చరిత్ర నీదని ఇకనైన నోరు అదుపులో పెట్టుకోని సంస్కారంగా మాట్లాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జమ్మిలాల్, సుంకరి జనార్ధన్, కందుకూరి లక్ష్మయ్య, దాచేపల్లి వెంకన్న, హీరునాయక్, సుధాకర్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.






## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన గోపిచంద్

గరిడేపల్లి,డిసెంబర్ 21 ప్రభాతవార్త

అండర్ - 17 విభాగంలో 67వ నేషనల్ స్కూల్‌గేమ్స్-2022 లో భాగంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి గుంజా గోపిచంద్ ఎంపికయ్యారు. గోపిచంద్ గరిడేపల్లి మండలం గడ్డిపల్లిలోని మోడల్ స్కూల్,కళాశాలకు చెందిన అండర్ - 17 విభాగంలో ఎం పికయ్యారని కళాశాల ప్రిన్స్‌పాల్ ఐత సుధాకర్ గురు వారం తెలిపారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ఎంపికైన గోపిచంద్ శుక్రవారం వరంగల్‌లో నిర్వహించే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈసందర్భంగా గోపిచంద్‌ను కళాశాల ప్రిన్స్‌పాల్ సుధాకర్, పి డి ప్రమీలతో పాటు ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందిచారు.



## వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ఆలేరు, డిసెంబర్ 21, ప్రభాతవార్త:



ఆలేరు మున్సిపాలిటి 5వ వార్డు అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని 5వ వార్డు బిజెపి కౌన్సిలర్ సంగు భూపతి అన్నారు. గురువారం రోజున పట్టణ కేంద్రంలో మున్సిపల్ నిదులతో దూడల మల్లికార్జున్ ఇంటి నుండి ఆలేటి ఎల్లయ్య ఇంటి వరకు గల సీసీ రోడ్డును పనులు పరిశీలన చేసి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ శ్యామల, వీనిత్, అనిల్, శ్రవణ్, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉనన డీఏలను వెంటనే ఇవ్వాలి

మోతె, డిసెంబర్ 21, ప్రభాతవార్త:



గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని టీఎస్‌యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి వీరారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలో టీఎస్‌యుటిఎఫ్ మోతె మండల కార్యవర్గ సమావేశంలో జిల్లా కోశాదికారి జి. పెంటయ్య పరిశీలనలో జిల్లా కార్యదర్శి పాపిరెడ్డి, కన్వీనర్ లాలు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా శీనయ్య, ప్రధాన కార్యదర్శి గా నరేందర్, ఉపాధ్యక్షులుగా సాయి శ్యామ్, ఆర్ కనకమ్మ, కోశాదికారిగా శ్రీనివాస్ కార్యదర్శులుగా పల్లెటి ప్రసాద్, రాఘునాయక్, వీరన్నలను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యలు అయినటువంటి సీపీఎస్ రద్దు, ఫీజు రియంబర్స్మెంట్, మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ లోన్లు మొదలైనవి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసిన సిపిఐ నాయకులు

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*

అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిచి తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల శాఖమంత్రిగా నియమించబడిన నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని హైద్రాబాద్‌లోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో హుజూర్‌నగర్ సిపిఐ పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ ్ఛం అందించి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో మిత్రపక్షంగా కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయడం జరిగిందన్నారు.ఎన్నికలహామీలో పేర్కొన్న విధంగా కాంగ్రెస్‌పార్టీ 6హామీలను అమలు చేయడంద్వారా పేద,బడుగు వర్గాల ప్రజలజీవితాల్లో ఆనందం నింపాలని మంత్రిని కోరారు.హుజూర్‌నగర్ నియోజకవర్గంలో ఉన ్న పెండింగ్ అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి అభివృద్ధికి దోహదపడాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు గన్నా చంద్రశేఖర్,సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,రాష్ట్ర కౌన్సిల్‌సభ్యులు యల్లావుల రాములు,మహిళ సమాఖ్యరాష్ట్ర అధ్యక్షురాలు



ఉస్తేల సృజన,సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ ్వర్లు,నాయకులు మేకల శ్రీనివా సరావు,దేవరం మల్లీశ ్వరి,ఉస్తేల నారాయణరెడ్డి,పోకల వెంకటేశ్వర్లు,మండవ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న ధనుర్మాస ఉత్సవాలు

*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని బూరుగడ్డ ఆదివరాహలక్ష్మినరసింహస్వామి దేవస్థానంలో ధనుర్మాసం ఐదవరోజు సందర్భంగా స్వామివారికి గురువారం సు ప్రభాతసేవ,ఆరాధన,గోదాదేవి అమ్మవారికి అభిషేకం,అష్టోత్తర శతనామావళి,గోత్రనామాలు,సేవాకాలం,ఆరగింపుతోపాటు స్వామివారికి అమ్మవారికి అళ్వా రులకు మంగళశాసనాలు నిర్వహించారు.అలాగే దేవాలయం ప్రాంగణంలో పల్లకీసేవ అనంతరం తీర్థప్రస ాదాలవిని యోగంనిర్వహించారు.ఈ పూజా కార్య క్రమాల్లో ఈవో ఎంపి లక్ష్మణ్‌రావు,దేవస్థానం చైర్మన్ గండు సైదులు,ధర్మకర్తలు సురభి కుషేల్,గువ్వల కిష్టయ్య,అర్చకులు ముడుంబైహరీష్‌కుమారాచార్య లు,మనో హరాచారు ్యలు,పూర ్ణ,కనకయ్య,రాగం లింగయ్య,ఎల్లయ్య,గోవిం దరెడ్డి,శ్రీలక్ష్మి,కిర ణ్‌గౌ డ్,రమేష్,ఉపేందర్,భక్తులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ హెడ్‌మాస్టర్ బండారు దేవభిక్షం మృతి

*హుజూర్‌నగర్‌టౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రిటైర్డ్ హెడ్‌మాస్ట ర్ బండారు దేవభిక్షం గురువారం మరణించారు.వారి భౌతికకాయానికి పట్టణంలోని పలు పార్టీల నాయకులు పూలమాలలువేసి నివాళులరి ్పంచి వారి కుటుంబసభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢసానుభూతిని తెలిపారు.ఈ సందర్భంగా మాజీమున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్,కాంగ్రెస్‌పారీ ్ట మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ సైదాలు మాట్లాడుతూ దేవభిక్షం చనిపోవడం ఎంతో బాధాకరమని ఎంతోమంది విదా ్యర్థులను ఉన్నతులుగా ఆయన తీరి ్చదిద్దారని అన్నారు.శ్రీనగర్‌కాలనీ అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాత్ర ఎనలేనిదన్నారు.వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి గల్లా వెంకటేశ ్వర్లు,కౌన్సిలర్ కస్తాల శ్రావణ్,మీసాల కిరణ్,గౌడ్ సొసైటిచైర్మన్ వల్లపు దాసు కృష్ణగౌడ్,మాజీ కౌన్సిలర్ వల్లపుదాసు ఎల్లమ్మ వెంకటేశ్వర్లు,షేక్ యూ సుఫ్ ,ఎస్‌కె.మీరాబాషా,చింత్రియాల నాగయ ్య,గండు అరు ్జన్,క స్తాల ముత్తయ ్య,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి డిసెంబర్ 21 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామిఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ంలోగురువారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్ర మాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అ ర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కాం ్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అనువం శిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్,మట్టపల్లిరావు,కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్,అర్చకులు రామా చార్యు లు,పద్మనాభాచార్యులు, బదరీ నారాయ ణచార్యుల ు,లక్ష్మి నర్సిం హమూ ర్తి,ఆంజ నేయాచార్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస పూజలు

*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ మండలంలోని వేపలసింగారం గ్రామంలోఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా గురువారం ప్రతే ్యక పూజలు నిర్వహించారు.ఉత్సవమూర్తులకు పంచామృతాలతో అభిషేకాలు,తిరుప్పావై,విష్ణుసహస్రనామార్చనలు,భక్తుల గోత్రనామాలతో అర ్చకులు పూజలు చేశారు.ఈ కార్య క్రమంలో ఆలయ చైర్మన్ కర్నె ఓబుల్‌రెడ్డి,వైస్ చైర్మన్ సామల బ్రహ్మారెడ్డి,సారెడ్డి అంజిరెడ్డి,రెక్కల శంభిరెడ్డి, కో టిరెడ్డి,సైదిరెడ్డి,నర్సి రెడ్డి,వీరయ్య,జోజిరెడ్డి శ్రీని ఎసరెడ్డి,రా ంరెడ్డి,నాగిరెడ్డి,పరి పూర్ణాచారి,బ.ాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్‌శాఖ గ్రీవెన్స్‌డే

### - 8గంటల నుండి 12గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ

*హుజూర్‌నగర్‌రూరల్ డిసెంబర్ 21 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణం,మండలపరిధిలో విద్యుత్ సమస్యల విషయంలో శుక్రవారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12గం.ల వరకు మున్సిపల్‌ఆఫీస్ పక్కన ఉన్న విదు ్యత్‌శాఖ కార్యాలయంలో వినియోగదారులనుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని విద్యుత్‌శాఖ ఏఈ రా ంప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్‌శాఖకు సంబంధించిన జిల్లా,డివిజన్,మండల అందరు అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.రైతులు,పారి శ్రామిక సంస్థలు,గృహవినిదారులు ఈ గ్రీవెన్స్‌డేలో తమ సమస్యలపై దరఖాస్తులు ఇస్తే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.

# సూర్యాపేట వార్త

## వెంకటేశ్వర్లు కుటుంబానికి పరామర్శ

*పెన్‌పహాడ్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:*



మండల కేంద్రానికి చెందిన నంబి వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబాన్ని సీనియర్ సిటిజన్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ రామచంద్రారెడ్డి, కమిటీ సభ్యులు గురువారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంబి వెంకటేశ్వర్లు బాలల హక్కుల పరిరక్షణ వేదిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవాడు అని తెలిపారు. అతను లేని లోటు కుటుంబానికి తీరనిలోటని అన్నారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో గజ్జుల ధర్మారెడ్డి, రంగినేని లక్ష్మీకాంతారావు, గార్లపాటి జగన్‌రెడ్డి, వరకాల అంజయ్య, వగ్గు ప్రవీన్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి పార్లమెంట్ టికెట్ చెవిటి వెంకన్నకు ఇవ్వాలి

*నూతనకల్, డిసెంబర్ 21, ప్రభాతవార్త:*



భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను బీసీ బిడ్డ అయిన చెవిటి వెంకన్న యాదవ్‌కు ఇవ్వాలని బిసి విద్యార్థి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీసీ సదస్సులో మాట్లాడుకొని నిర్ణయం తీసుకొని తమ కోరికని తెలియజేస్తూ అదిస్థానాన్ని పలువురి ముఖ్య నాయకులను వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లుట్ల మహేస్, బందు బద్రి, చెవిటి సూర్య, ఇరుగు కిరణ్, బొల్క సైదులుయాదవ్, మడ్డి శ్రవణ్, కొరివి గంగయ్య, కొంగల నరేష్‌యాదవ్, బంటు క్రాంతి, రాము, దేవరకొండ మహేస్, మల్లయ్య, జటంగి గణేస్, ఇరుగు కృష్ణ, మరికంటి అశోక్, మనోజ్, ఉపేందర్, సుమన్, మల్ల్య, బాబు, శ్రీశైలం, మహేందర్, మనోజ్‌కుమార్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

*కొండమల్లేపల్లి 21 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని సీతారామచంద్రమౌళీశ్వర దేవాలయంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం ధన్జిలాల్ తండా సర్పంచ్ రామావత్ భీమ్‌సింగ్ నాయక్ లలిత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్నదాన దాతను అయ్యప్ప స్వాములు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి చిట్టెడి ప్రభాకర్‌రెడ్డి, రెడ్డిమల్ల శ్రీనివాస్, తోటపల్లి కృష్ణ, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

# రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు

## గీతా జయంతి ఉత్సవాలు

రాజాపేట ప్రభాతవార్త:

అత్యంత మహిమగల కోరికలు తీర్చే అతి ఏకాదశి వేడుకలు, గీతా జయంతి ఉత్సవాలకు ముస్తాబు అయింది. గురువారం నిర్వాహకులు వివరాలు తెలిపారు. ఆలయ ట్రస్టు ఆధ్వర్యంలో ఈవిశేష కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈనెల 23వ, తేదీన శనివారం వైకుంఠ ఏకాదశి వేడుకలు, గీతా జయంతి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఘనంగా జరగనున్నట్లు చెప్పారు. ఉదయం 6గంటలకు ఉత్తర ద్వార దర్శనం పుణ్య దంపతులు మంగళహారతులతో హాజరుకావాలని అనంతరం ఆలయంలో వేద ఆశీర్వచనం తీర్థప్రసాద వితరణ జరుగుతుందన్నారు. 10గంటలకు గీతా జయంతి ఉత్సవాలు అభిషేకాలు, పల్లకి సేవ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. సాయంత్రం భగవద్గీత శ్లోకాల పోటీలు జరగనున్నట్లు ఈ కార్యక్రమాలు ఉంటాయని వివరించారు. సాయంత్రం భగవద్గీత శ్లోకాల పోటీలు జరగనున్నట్లు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొంటారని చెప్పారు. ఆలయ అర్చక స్వాములు చదివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ ఆధ్వర్యంలో పూజలు



జరుగుతాయన్నారు. ఒకేరోజు రెండు విశేష కార్యక్రమాలు భక్తుల జయ జయ ధ్వానాల మధ్య జరుగుతాయని అన్నారు. అందుకోసం ఆలయాన్ని పచ్చని తోరణాలు పూలమాలలతో అలంకరించనున్నట్లు చెప్పారు. పుణ్య దంపతులు భక్తులు అధిక సంఖ్యలో హాజరై శ్రీస్వామివారి ఆశీస్సులు పొందాలని కోరారు. గీతా జయంతి ఉత్సవాలు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాపోలు రామచంద్రారెడ్డి బీర్ల సుదర్శన్‌ల ఆధ్వర్యంలో జరుగుతాయన్నారు. గీతా జయంతి ఉత్సవాలు మూడవ విడత 17వ సారి జరుగుతున్నాయన్నారు.

## సిపిఐ ఆవిర్భావ సభను జయప్రదం చేయండి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట సిపిఐ పార్టీ కార్యవర్గం కౌన్సిలింగ్ సమావేశంలో ఇంజ హేమలత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొల్లూరు రాజయ్య పాల్గొని ప్రసంగించారు. ఈనెల 26వ తేదీన సిపిఐ పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని అన్నారు. ప్రజా సమస్యల పైన నిరంతరం పోరాడే పార్టీ సిపిఐ పార్టీ అన్నారు. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చిగురల లింగం మాట్లాడుతూ.. పేద ప్రజల కొరకు పుట్టిన పార్టీ అని 98వ పార్టీ పుట్టినరోజు ప్రతి గ్రామంలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జండా ఆవిష్కరణ చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు తప్పకుండా అమలు చేయాలని కోరారు. ప్రతి గ్రామంలో ఇల్లు లేని




నిరుపేదలు గ్రామ సభల ధర దరఖాస్తులు పెట్టుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఆ దరఖాస్తులను పరిశీలించి తక్షణం పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి దస్తగిరి, ఎఐటిసి మండల కార్యదర్శి మూలపోచయ, మంగ ఐలయ్య, రాజయ్య, మూల హరినాథ్, జంగ అంజయ్య, జెల్ల వెంకటయ్య, జి రాములు, రచ్చ నర్సింహులు, నంద మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి

### -ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు చాపల శ్రీను

మునుగోడు డిసెంబర్ 21 ప్రభాతవార్త

మునుగోడు మండలకేంద్రంలో ఆటో కార్మికులు,ఏఐటియుసి అనుబంధ ఆటోడ్రైవర్స్ అండ్‌వర్కర్స్ యూనియన్ మునుగోడు మండల ఏఐటియుసి ఆధ్వర్యంలో రాస్తారోకో,మహాధర్నా చేస్తూ ఆటో కార్మికులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి ధర్నా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు చాపల శ్రీను మాట్లాడుతూ తెలంగాణలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్‌పార్టీ తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం ద్వారా ఆటో కార్మికులు అగమ్యగోచరంలో పడ్డారన్నారు.ప్రభుత్వం ఏర్పడక ముందు ఆటోకార్మికులు ఆటో తోలుకొని రూ.500,600లు సంపాదించుకొనేవారని,వారి కుటుంబాలు పోషించుకునేవారని,ఇపుడు ప్రభుత్వం తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం వలన మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటోకార్మికులకు శాపంగా మారిందన్నారు.కావున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే స్పందించి నెలకు రూ.12 వేలు నుంచి రూ15వేలు ఆర్థికసహాయం అందించి కార్మికులను




ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు ఎండి.జానీ,బండారు శంకర్,ఆటో కార్మిక సంఘం నాయకులు పోలగోని భిక్షం,నరసింహ,నరేందర్,నాగరాజు,వెంకన్న,రాంబాబు,బొడ్డు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నిత్యన్నదానం

నకిరేకల్,డిసెంబర్ 21, ప్రభాతవార్త



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో గల పన్నాలగూడెంలోని పెద్ద చెరువు పక్కన శ్రీశ్రీశ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో గురువారం నిత్య అన్నదానంలో భాగంగా పట్టణానికి చెందిన బండారు ధనుశ్రీ పుట్టినరోజు సందర్భంగా ఈగ శ్రీనివాస్,పోతుల ప్రార్థన యాదగిరి దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం స్వాములకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రఘునందన్‌రెడ్డి, నారి రామచంద్రస్వామి, శేషరాజుపల్లి వీరస్వామి, సంజీవరెడ్డి, స్వామి, బొప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, జగదీష్‌స్వామి, గోపిశెట్టి గిరి స్వామి, కిరణ్ స్వామి, దయాకర్, నారీ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే వీరేశం ఇంట్లో మహాపడిపూజ

నకిరేకల్,డిసెంబర్ 21, ప్రభాతవార్త

శుక్రవారం రోజున ఉదయం 10.00 గంటలకు గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం స్వగృహంలో అయ్యప్ప స్వాముల 2వ మహాపడి పూజ కార్యక్రమం నిర్వహించనున్నారు. కావున అందరూ అయ్యప్ప మాలాధారణ స్వాములు, భక్తులు విచ్చేసి స్వామి వారి దీవెనలు, తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం పుష్ప దంపతులు విజ్ఞప్తి చేశారు.



# యాద్రాద్రి భువనగిరి వార్త

## రాజాపేటలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలు

### చర్యలకు పలువురి ఫిర్యాదులు

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రంలో గత ఐదు సంవత్సరాలు అక్రమ నిర్మాణాలు తప్పుడు నిర్ణయాలు జరుగుతూనే ఉన్నాయి. ఈ విషయంపై సంబంధిత మండల జిల్లా అధికారుల సైతం పట్టించుకోకపోవడంతో ప్రజలు నాయకులు ఆందోళన చెందుతున్నారు. మండల కేంద్రమైన రాజాపేటలో గ్రామపంచాయితీ పరిధిలో జరుగుతున్న పొరపాట్లపై విచారణ జరపాలని చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల జరిగిన అక్రమ నిర్మాణంలో స్పందించిన కార్యదర్శి రేకులపల్లి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కూల్చివేతలు చేపట్టారు.

## బిసి కులగణన చేసి రిజర్వేషన్లు పెంచాలి

మునుగోడు డిసెంబర్ 21 ప్రభాతవార్త



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్,బిసి యువజనసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటివిజయ్‌లు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణలో బిసి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని,బిసి కులగణన చేపట్టి బిసి రిజర్వేషన్లను 42శాతానికి పెంచిన తర్వాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు.బిసి విద్యార్థుల పూర్తి బోధనా రుసుములు చెల్లించాలని,బిసి గురుకులాలకు పక్కా భవనాలు ఏర్పాటుచేసి నాణ్యత ప్రమాణాలు పెంచాలని కోరారు.ఈ విషయమై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి బిసిల అంశాలు,కులగణనపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# మంథని డంపింగ్ యార్డును ఖానాపూర్‌కు తరలించవద్దు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మున్సిపల్ పరిధిలోని డంపింగ్ యార్డును ఖానాపూర్ గ్రామానికి తరలించవద్దని కోరుతూ సర్పంచ్ పుట్ట శంకరమ్మ ఆధ్వర్యంలో గురువారం ఆర్డీవో వినతిపత్రం అందించారు. మంథని మున్సిపల్ డంపింగ్ యార్డును ఖానాపూర్ గ్రామానికి తరలించటంతో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే సమస్యలు వస్తాయని డంపింగ్ యార్డును ఏరా ్పటు చేసే ప్రాంత రుద్రపాదాల క్షేత్రం, వెల్పులమ్మ, సమ్మక్క సారలమ్మ గద్దెలు ఉన్నాయని అదేవిధంగా గోదావరినది తీరానికి వచ్చే భక్తులకు అసౌకర్యంగా ఉంటుందని డంపింగ్ యార్డును తరలించే ప్రాంతం స్మశానవాటికకు కేటాయించిందని దీనితో గ్రామ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటారని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ



కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మంథని మల్లేష్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# బ్యాంకు ఖాతాదారులు తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేసుకోవాలి

## కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్

మంథని రూరల్- ప్రభాతవార్త

సహకార బ్యాంకులోని ఖాతాదారులు తప్పని సరిగా తమ ఖాతాలను ఆధార్‌కు అనుసంధానం చేసుకోవాలని మంథని కెడిసిసి బ్యాంకు మేనేజర్ దుమ్మని లక్ష్మణ్ అన్నారు. గురువారం మండలంలోని వెంకటాపూర్, స్వర్ణపల్లి గ్రామాల్లో మంథని కెడిసిసి బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత నగదు రహిత లావాదేవాలపై అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ పథకానికి ఆధార్ లింకు అవుతుందని బ్యాంకు ఖాతాలను ఆధార్ అనుసంధానం చేసుకోవాలన్నారు. సహకార బ్యాంకు ద్వార రైతులకు కెసిసి, ఫిషరీస్, అనిమల్ హస్బండరీస్ అన్ని రకాల రుణాలు అందిస్తున్నామని ఆయన అన్నారు. పిఎంజెజెబివై రూ.436, పిఎంఎస్‌బివై రూ. 20 చెల్లించి భీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఫిక్స్‌డ్ డిపాజిట్స్‌న సీనియర్ సిటిజన్లకు 7.75శాతం వడ్డీ



కల్పిస్తున్నామన్నారు. బ్యాంకు ద్వార ఇస్తున్న రుణాలను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు గద్దం పోచం, సిరిమర్తి ఒదెలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

# పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని,విద్యార్థులకు శుక్రవారం హుజురాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి చదివే 215 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్(రిటైర్డ్ టీచర్) ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఇందులో భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ పెగడపల్లిలో 30 మంది విద్యార్థులకు,జడ్.పి.హెచ్.ఎస్ కాల్వశ్రీరాంపూర్‌లో 30 మంది విద్యార్థులకు,కేజీబీవీ కాల్వశ్రీరాంపూర్‌లో 40 మంది విద్యార్థులకు, జడ్పీహెచ్ఎస్ కూనవరంలో 30 మంది విద్యార్థులకు,తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్‌లో 85 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రాజయ్య మాట్లాడుతూ తల్లి పేరు నా ట్రస్ట్ ఏర్పాటు చేసి సమాజంలోని పేదలకు సేవ చేయడం,ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవతరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు కూడా బాగా చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని,భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకొని సమాజంలోని పేదలకు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ట్రస్టు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు స్టీల్





ప్లేట్లు ఇవ్వడము,పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ఇవ్వడం జాతీయ గణిత దినోత్సవం,జాతీయ సైన్స్ దినోత్సవం రోజులలో టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందించడం లాంటి కార్యక్రమాలు గత 15 సంవత్సరాలు నుండి చేస్తున్నట్లు తెలిపారు. మండల్ నోడల్ అధికారి మహేష్ మాట్లాడుతూ క్రమశిక్షణతో విద్యార్థులు చదివినచో మంచి జిపిఎస్ సాధించవచ్చు అని,తల్లిదండ్రులకు గురువులకు వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకోవాలి

పెద్దపూర, డిసెంబర్ 21 ప్రభాతవార్త:

విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకోవాలని ఇండియా లిట్రసీ ప్రాజెక్టు అధినేత మన్మోహన్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దపూరలో జరిగిన ఇండియా లిట్రసీ ప్రాజెక్టు వారు నిర్వహిస్తున్న కేరియర్ ఎవర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా పిల్లల



భవిష్యత్తును ఉద్దేశించి వాళ్ల ఉన్నత శిఖరాలను ఎలా చేరుకోవాలి, ఎటువంటి మార్గాలను ఎంచుకోవాలి, వాటిలో ఎన్ని మార్గాలు ఉంటాయో వాటి ఎటువంటి మార్గాలను ఎంచుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము, జడ్పీహెచ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శైలజ పాల్గొనడం జరిగింది.

# గరుడ ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో ఉన్న గరుడ ఆంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 23 శనివారం నుండి 25 సోమవారం వరకు నవగ్రహాల ధ్వజస్తంభ శిఖర ప్రతిష్టాపన కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు పాల్గొని ఆంజనేయస్వామి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నారు.

# విద్యుత్‌ను ఆదా చేయటం ద్వార దేశం అభివృద్ధి చెందుతుంది

మంథని - ప్రభాతవార్త




విద్యుత్‌ను ఆదా చేయటం ద్వార దేశం అభివృద్ధి పథంలోకి దూసుకెలుతుందని తెలంగాణ స్టేట్ రెడ్కో కరీంనగర్ జిల్లా మేనేజర్ పరమాచారి అన్నారు. గురువారం మంథని బాలికల పాఠశాలలో నిర్వహించిన జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంధనాన్ని పొదుపు చేయాలని అది మన అందరి భాధ్యత అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్కో ఎడిఈ లక్ష్మీకాంతరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుమలతతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వాగేశ్వరీలో "ఫ్రెషర్స్" సంబరాలు

తిమ్మాపూర్ ప్రభాతవార్త:

మండలంలోని రామకృష్ణకాలనీలో గలవాగేశ్వరీ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో యం.సీ.ఏ సీనియర్ విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఆల్‌గోరిజా-2K23 పేరుతో స్వాగతోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ జి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ సాంకేతిక కారణంగాప్రపంచం ఒక చిన్న గ్రామంగా మారిందని,విద్యార్థులు ప్రపంచ వ్యాప్తంగా ఉద్యోగ,ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునే మార్గం సుగమం అయిందని విద్యార్థులు కృత్రిమమేథస్సు మెషిన్ లర్నింగ్ వంటి అనేక అంశాలలో నైపుణ్యాలను పెంచుకొని అత్యున్నత స్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చేసిన డ్యాన్స్‌లు,నృత్యాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రకాశ్ రెడ్డి,వినోద్,ప్రిన్సిపాల్ సీ.హెచ్ శ్రీనివాస్,వి.బాపూజీ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ 99వ ఆవిర్భావ వేడుకలను జయప్రదం చేయండి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు

చింతలపాలెం డిసెంబర్ 21 ప్రభాతవార్త



ఈనెల 26న నిర్వహించే సిపిఐ 99వ ఆవిర్భావ ఉత్సవాలను పట్టణ,మండల,గ్రామస్థాయిలలో అరుణపతాకాలను ఎగురవేసి ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు,తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం సూర్యపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాల ధనుంజయనాయుడు కోరారు.గురువారం నేరేడుచర్లలో సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్‌లో ఆవిర్భవించిన పార్టీ ఆవిర్భవించిననాడే దున్నే వానికే భూమి కావాలని చెప్పడం జరిగిందన్నారు.నాటి నుండి నేటి వరకు బడుగు బలహీనవర్గాలు,పేద ప్రజలు,కార్మిక,కర్షకులు ఎన్నోపోరాటాలు చేసిన చరిత్ర కమ్యూనిస్ట్ పార్టీదన్నారు.ఈనెల 26న పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఉమ్మడి నేరేడుచర్ల మండలవ్యాప్తంగా వాడవాడలా ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ ప్రజాసంఘాలు,కార్మికులు,కర్షకులు,మేధావులు అందరు పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి,పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి,వ్య.కా.సం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం,మహిళ సమాఖ్యజిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి,చిలకరాజు శ్రీను,గోరుగంతం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అహంకారంతో తప్పుడు మాటలు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు సహించరు

## కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దొంగరి గోవర్ధన్



*తుంగతుర్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

అహంకారంతో తప్పుడు మాటలు మాట్లాడితే కాంగ్రెస్ కార్యకర్తలు సహించరని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు దొంగరి గోవర్ధన్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ తిరుమలగిరి బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో మాజీ ఎమె ్మల్యే గాదరి కిషోర్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలుపై చేసిన అహంకారపూరిత మాటలను తక్షణమే వెనక్కు తీసుకోవాలని మండల పార్టీ అధ్యక్షులు గోవర్ధన్ హెచ్చరించారు. గడిచిన పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పులమైయంగా మార్చారన్నారు. తన చట్టూ తిరుగుతున్న పార్టీ నాయకులే తన ఓటమికి కారకులయ్యారనని తెలుసుకో లేకపోవడం అతని మూర్ఖత్వమన్నారు. నియోజకవర్గ ప్రజలు చైతన్యవంతులని అసెంబ్లీ ఎన్నికల్లో సుమారు 52వేల మెజార్టీతో మందుల సామేల్‌ను గెలిపించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ అనురాధకిషన్‌రావు, రాహుల్, ఒరుగంటి సత్యనారాయణ, పెందం రామ్మూర్తి, రాంబాబుయాదవ్, అజయ్‌కుమార్, కొండరాజు, ముత్యాల వెంకన్న, గంగరాజుయాదవ్, వెంకన్న, అక్కినపల్లి, రాములు, శ్రీను, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకోవాలి



*పెద్దవూర, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

విద్యార్థులు భవిష్యత్తులో మంచి మార్గాలను ఎంచుకోవాలని ఇండియా లిట్రసీ ప్రాజెక్టు అధినేత మన్మోహన్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెద్దవూరలో జరిగిన ఇండియా లిట్రసీ ప్రాజెక్టు వారు నిర్వహిస్తున్న కేరియర్ ఎవర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా పిల్లల భవిష్యత్తును ఉద్దేశించి వాళ్ళు ఉన్నత శిఖరాలను ఎలా చేరుకోవాలి, ఎటువంటి మార్గాలను ఎంచుకోవాలి, వాటిలో ఎన్ని మార్గాలు ఉంటాయో వాటి ఎటువంటి మార్గాలను ఎంచుకోవాలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ తరి రాము, జడ్పీహెచ్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు శైలజ పాల్గొనడం జరిగింది.




# సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుగా ఎంపికైన దావ శైలజ శ్రీనివాస్

*చింతపల్లి ప్రభాతవార్త:*

చింతపల్లి మండలం కుర్మపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకురాలు, మాజీ సర్పంచ్ దావ శైలజ శ్రీనివాస్ సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుగా నియ మితు లైయ్యారు. బీజేపీ నల్గొండ జిల్లా కార్యదర్శిగా, గ్రామ సర్పంచ్‌గా పనిచేసిన అనుభవం తన భర్త దావ శ్రీనివాసులు ప్రస్తుతం బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అ ధికార ప్రతినిధిగా క్రియాశీల రాజకీయాలలో పనిచేస్తున్నారు. మధ్య తరగతి కుటుంబంలో జన్మించి సాధారణ జీవితం గడుపుతూ నేటి రాజకీయాలకు ఆదర్శంగా నిలుస్తున్న దావ శైలజ శ్రీనివాస్ ఎన్నికను రాజకీయాలకతీతంగా పలువురు అభినందించారు.



# ఈనెల 23న మండల సర్వసభ్య సమీక్ష సమావేశం

*వేములపల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

ఈనెల 23న వేములపల్లి మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ అవిరెండ్ల జానయ ్య తెలిపారు. ఎంపిపి పుట్టల సునీతకృపయ్య అధ్యక్షతన శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మండల సర్వసభ్య సమావేశానికి గౌరవ ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్‌లు, మండలానికి చెందిన ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కావాలని ఆయన కోరారు. మండలంలోని వివిధ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు తమ శాఖలకు సంబందించిన పూర్తి సమాచారంతో సకాలంలో హాజరై సర్వసభ్య సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# ప్రశ్నించే గొంతుకలకు బీజేపీ మద్దతు

*చింతపల్లి ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కబ్జాలను ధైర్యంగా వెలుగులోకి తీసుకొస్తున్న మీడియా, పత్రిక మిత్రులకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, బీసీ కుల సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దావ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులతో చేతులు కలిపి ఇష్టానుసారంగా భూ రికార్డులను తారుమారు చేసిన సంఘటనలు చింతపల్లి మండలంలో కోకొల్లలుగా జరిగాయి. ముఖ్యంగా చింతపల్లి మండలంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు మండల రెవెన్యూ అధికారుల అండదండలతో భూకబ్జాలు చేయడం జరిగిందని ఆయన దుయ్యబట్టారు. ఇట్టి విషయమైన స్థానిక ప్రజల సంబంధిత అధికారులకు, జిల్లా కలెక్టర్‌లకు పలుమార్లు విన్నవించిన కూడా అధికార బలంతో ప్రతిపక్ష నాయకులను బెదిరింపులకు గురిచేసి పత్రికా విలేకరుల గొంత నొక్కడం చూస్తుంటే ఆశ్చర్యం వేసిందని చింతపల్లి మండలంలో జరుగుతున్న అక్రమ భూకబ్జాదారుల అంతు చూసేదాకా భారతీయ జనతా పార్టీ తరపున రాజీలేని పోరాటం చేస్తామని, దోషులు ఎంతటి వారైనా వదిలిపెట్టే సమస్యలేదని, భూ కబ్జా విషయమై సంపూర్ణ విచారణ జరిపించి ప్రభుత్వ భూములను కాపాడాలని, త్వరలో రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శిని, కేంద్ర అధికారులను కలవనున్నట్లు ఆయన తెలిపారు. అధికారం కోసం అక్రమంగా డబ్బులు సంపాదించి ఎన్నికలలో పోటీ చేసి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే నాయకులకు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెప్తారని, పేదవాడికి రాజ్యాధికారం రావాలంటే ఇలాంటి దుర్మార్గపు ఆలోచనలతో ఉన్న రాజకీయ పార్టీలకు చమరగీతం పాడాలని, రాబోయే స్థానిక ఎన్నికలో పార్టీలకతీతంగా ప్రజలు ప్రశ్నించే గొంతులకు అవకాశం కల్పించాలని ఆయన కోరారు.

# సమసమాజ స్థాపనే హిందుస్తాన్ సమసమాజ్ పార్టీ ధ్యేయం

*తుంగతుర్తి, డిసెంబర్ 21 ప్రభాతవార్త:*

సమసమాజ స్థాపనే హిందుస్థాన్ సమసమాజ్ పార్టీ ధ్యేయమని ఆ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు హజారి శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు రాజ్యాధికారం దక్కడం లేదన్నారు. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ తరపున అభ్యర్థులను నిలబెడతామని ప్రజలు పార్టీని ఆశీర్వదించాలని కోరారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్

*తుర్కపల్లి,ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని ప్రధాన చౌరస్తాలో గల దుర్గమ్మ తల్లి ఆలయంలో ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుడిపాటి మధుసూదన్ రెడ్డి, సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, నాయకులు బాలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన సర్పంచ్ గాడిపెల్లి

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండలం రఘునాథపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం గ్రామ సర్పంచ్ గాడిపెల్లి శ్రావణ్ కుమార్, చిన్న గౌరాయపల్లి ఉపసర్పంచ్ గంజి పాండురంగం విద్యార్థులకు పెట్టే మధ్యాహ్న భోజనం ఆహార పదార్థాలను సర్పంచ్ అకస్మాత్తుగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులకు రోజు పెట్టే మధ్యాహ్న భోజనం ఆహార పదార్థాల మెనూ వాటి రుచులను ఎలా ఉన్నాయని అడగగా చాలా బాగున్నాయని సంతృప్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాధవరెడ్డికి టీచర్ల బృందానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

# మృతుడి భిక్షపతి కుటుంబానికి ఆర్థిక సహకారం

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఉగ్గే భిక్షపతి కుటుంబానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌ల చేతుల మీదుగా రూ.10వేలు ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ నాయకులు సారగండ్ల నరేష్ బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం, సీపీఎం కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, నాయకులు ఎద్దు వెంకటేశ్వర్లు, రంగ శ్రీను, గూడపూరి స్వామి, లోడి మహేష్, పైళ్ళ రాజు, కమిటికారి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**పండ్లు, పాలు, అన్నదాన కార్యక్రమాలు..**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:





కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి జన్మదిన వేడుకలు గురువారం హైద్రాబాద్ అసెంబ్లీ ప్రాంగణంతో పాటు జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, ఇల్లందకుంట, వీణవంక మండలాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. శాసనసభ ప్రాంగణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రులు, కె తారకరామారవు, తన్నీరు హరీష్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, పలువురు ఎమ్మెల్యేల సమక్షంలో కౌశిక్‌రెడ్డితో కేక్ కట్ చేయించి, కేటిఆర్, హరీష్‌రావులు కౌశిక్‌రెడ్డికి కేకు కట్ చేసి ఆశీర్వదించారు. నియోజక వర్గంలోని జమ్మికుంట గాంధీచౌక్‌లో మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్మన్ దేశిని స్వప్నకోటిల ఆధ్వర్యంలో వార్డు కౌన్సిలర్లు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కేకు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసారు. హుజురాబాద్‌లో మున్సిపల్ చైర్మన్ గందె రాధిక శ్రీనివాస్, వైస్ చైర్మన్ కొలిపాక నిర్మల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసారు. వీణవంక మండల కేంద్రంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతిరెడ్డిల ఆధ్వర్యంలో కేకు కట్ చేసి పంపిణీ చేసారు. కమలాపూర్ మండ లంలో ఎంపిపి తడక రాణి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఇల్లంద కుంట మండలంలో ఎంపిపి సరిగొమ్ముల పావని వెంకటేష్‌ల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. బిఆర్ఎస్‌వి విద్యార్థి సంఘ నాయకులు కొమ్మునరేష్ ఆధ్వర్యంలో కొత్తపల్లి ఆంజనేయ స్వామి ఆలయం ముందు ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం పలు మండలాలలో పండ్లు, పాలు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్‌కుమార్, మాడ సాహదేవరెడ్డి, తక్కల్లపల్లి సత్యానారయణరావు, తిరుపతిరెడ్డి, వెంకట్‌రెడ్డి, ఇంద్రాసేనారెడ్డి, పాతకాల రమేష్, గాజుల భాస్కర్, దిడ్డి రాము, మారపెల్లి భిక్షపతి, రావికంటి రాజులతో పాటు పలువురు వార్డు కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఊర చెరువుకు 'లీకేజీ' గండం

**-ధర్మారం చెరువు నుంచి వృధాగా పోతున్న నీరు**
**-ఆయకట్టు సాగుకు అంతరాయం**
**-ఆందోళనలో ఆయకట్టు రైతులు**
**-మరమ్మతులు చేపట్టని అధికారులు**

కోనరావుపేట, ప్రభాతవార్త:







ఊర చెరువు పై ఆధారపడి ఆయకట్టు రైతులు పంటలు సాగు చేసుకుంటే, ఆ చెరువుకు లీకేజీ పడి తూం నుంచి నీరంతా వృధగా పోతోంది. పంటల సాగు కోసం చెరువులో నిల్వ ఉన్న నీరంతా వృధగా పోవడంతో ఆయకట్టు రైతులు ఆందోళనకు గురి అవుతున్నారు. కొద్ది రోజులుగా ఈ నీరంతా తూం నుంచి లీక్ అవుతుండడంతో రైతులు అధికారులు దృష్టికి తీసుకవెళ్లిన పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. కోనరావుపేట మండలం ధర్మారం ఊర చెరువు నుంచి లీకేజీ ద్వారా నీరంతా బయటకు వెళ్లిపోతుంది. గ్రామానికి ప్రధాన జలవనరైనా ఊర చెరువు కింద రెండు వందల వరకు ఆయకట్టు ఉంది. ప్రతి సారి చెరువు పై ఆధారపడి రైతులు పంటల సాగు చేసుకుంటున్నారు. వర్షాలు సంవృద్ధిగా కురియడంతో చెరువులోకి ఆశించినంతగా వర్షం నీరు వచ్చి చేరింది. దీంతో చెరువు నిండు కుండలా తలపించింది. కానీ అంతలోనే ఊర చెరువుకు రెండో తూం దగ్గర నుంచి నీరంతా వృధాగా పోవడంతో, చెరువులోని నీటీ మట్టం తగ్గుతూ వస్తుంది. మరి కొద్ది రోజులు ఇలానే నీరంతా వృధగా పోతే , చెరువు ఏడారిని తలిపిస్తుందనీ రైతులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఊర చెరువుకు మిసన్ కాకతీయ పథకం ద్వారా మరమ్మతులు చేపట్టినప్పటికి, అధికారుల పర్యవేక్షణ లోపంతో పూర్తి స్థాయిలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతోనే ఇలాంటి లీకేజీలు జరుగుతున్నాయని రైతులు ఆరోపిస్తున్నారు. అదేవిధంగా గ్రామంలోని మత్స్యకారులు ఈ చెరువ పై ఆధారపడి చేపల వేట సాగిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చిన సబ్సీడి చేపలను ఇందులోనే పంపెకం చేపడుతున్నారు. కాగా చెరువులోని నీరంతా పోయి, ఎండిపోతే చేపలు మృత్యువాత పడి, తమకు ఉపాధి దూరమవుతుందని మత్స్యకారులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇంజనీరింగ్ అధికారులు స్పందించి, నీరంతా వృథగా పోకుండా వెంటనే మరమ్మతులు చేపట్టి,తమను అదుకోవాలని ఆయకట్టు రైతులు, మత్స్యకారులు కోరుతున్నారు.

# అథ్లెటిక్స్ లాంగ్ జంప్‌లో సిల్వర్ మెడల్ సాధించిన వికాస్ డిగ్రీ కళాశాల విద్యార్థి

సిరిసిల్ల టౌన్ 21, ప్రభాతవార్త :




అథ్లెటిక్స్ లాంగ్ జంప్‌లో వికాస్ డిగ్రీ అండ్ పిజీ కళాశాల విద్యార్థి సిల్వర్ మెడల్ సాదించాడు. శాతవాహన యూనివర్సిటీ ఆద్వర్యంలో నిర్వహించిన యూనివర్సిటీ లెవల్ స్పోర్ట్స్‌లో వికాస్ డిగ్రీ అండ్ పిజీ కళాశాలకు చెందిన విద్యార్థి అనవెని వేణు సిల్వర్ మెడల్ సాదించాడు. గురువారం సిరిసిల్ల పట్టణంలోని కళాశాలలో వేణును కళాశాల ప్రిన్సిపాల్ దిడ్డి శ్రీనివాస్ ఘనంగా సన్మానించి అభినందించారు. అథ్లెటిక్స్‌లో సౌత్ జోన్ తమిళనాడుకు కూడ వేణు సెలెక్ట్ అయ్యాడు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ నామపురం దేవరాజు, అద్యాపకులు విద్యార్థినీ, విద్యారులు పాల్గొన్నారు.

# ఘనంగా అయ్యప్పస్వామి పడిపూజ

రుద్రంగి ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి పడిపూజ గురువారం ఘనంగా జరిగింది. అయ్యప్ప స్వామి ఆలయంలో పడిపూజను గురుస్వామి శ్రీ చక్రవర్తుల పురుశోత్తమ చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవ విగ్రహానికి పంచామృతాలు, పండ్ల రసాలు, సుంగధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అయ్యప్పస్వామి పడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే సతీమణి ఆది వనజ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమ, ఎంపీపీ గంగం స్వరూపామహేష్, సర్పంచ్ తర్రె ప్రభలత మనోహర్, ఎంపీటీసీ మంచె లావణ్యారాజేశంలు హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. దాదాపు 100 మంది అయ్యప్ప మాలాధారణ భక్తుల స్వామియే శరణ గోషణతో ప్రాంగణం మారుమోగింది. ఈ కార్యక్రమంలో అల్లాడి రమేష్, దయ్యాల కమలాకర్, బండారి నర్సయ్య, బాబా, మాడిశెట్టి ఆనందం, మేకల రాజేంధర్, మాడిశెట్టి అభిలాష్, గడ్డం శ్రీనివాస్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 28న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**

ఈ నెల 28న జిల్లా ప్రజా పరిషత్ స్థాయి కమిటీ సమావేశాలు ఉదయం 10.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు జడ్పి సిఇఒ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28న ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 1, 2, 4, 7వ స్థాయి కమిటీ సమావేశం జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్ అధ్యక్షతన, అలాగే మధ్యాహ్నం 2.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు 3, 5, 6వ స్థాయి కమిటీ సమావేశం సంబంధిత స్థాయి సంఘం అధ్యక్షుల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు, ఈ సమావేశాలకు గౌరవ సభ్యులు, ఆహ్వానితులు హాజరు కావాలని కోరారు. సమావేశానికి సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆ ప్రకటనలో కోరారు.

# నిధుల దుర్వినియోగంపై విచారణ ప్రారంభం

**విచారణకు రెండు, మూడు రోజులు పట్టే అవకాశం**

**పూర్తి స్థాయిలో విచారణ చేపడతాం**

**జిల్లా ఆడిట్ అధికారి సంతోష్‌రావు**



**కోదాడ రూరల్, డిసెంబర్ 21 ప్రభాతవార్త :** కోదాడ మండల పరిషత్ జనరల్ నిధులు సుమారు రూ. 40 లక్షలు దుర్వినియోగం అయిన ఆరోపణలపై ఎంపిపి చింతా కవితరెడ్డిని జిల్లా ఆడిట్ అధికారి సంతోష్‌రావు, ఆర్డీవో సూర్యనారాయణ ప్రత్యేక అధికారులుగా గురువారం విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు పాత మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అనుమతులు లేకుండా అక్రమంగా దుకాణాలను నిర్మించి ఆ దుకాణాలను కిరాయి ఇచ్చి మండల పరిషత్ నామమాత్రపు కిరాయి చెల్లించి ఒక్కొక్కరి దగ్గరి నుండి రూ. 15 వేల నుండి 20 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపణల గురించి, అదే విధంగా మండల పరిషత్‌కి సంబంధించిన జనరల్ ఫండ్ నుండి ప్రతి నెల సుమారు రూ. 40 వేల వరకు పైగా దొంగ బిల్లులు పెట్టి స్వంతానికి వాడుకున్నారని అభియోగాలపై ఎంపిపి చింత కవితారెడ్డిని ప్రశ్నించారు. అక్కడ ఉన్న ఎంపిటిసిల ఆరోపణలను అడిగి తెలుసుకున్నారు. ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు ఆరోపిస్తూ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో స్థలాన్ని మరొకరికి దారాదత్తం చేసినట్లుగా వదిలేసి గోడ పెట్టారని తీర్మానం లేకుండా ఎలా చేస్తారని ,అదే విధంగా పాత మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన దుకాణాల కిరాయిలు వేలల్లో వసూలు చేస్తూ నామమాత్రంగా నామమాత్రపు కిరాయిలను చూపిస్తున్నారన్నారు. అంతే కాకుండా ఒక్క బోరు వేయడానికి కూడా నిధులు కేటాయించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి ఎంపిపి మాట్లాడుతూ ఒకవేళ అంత వసూలు చేస్తే ఈ నాలుగు సంవత్సరాలు ఎందుకు ప్రశ్నించలేదని, ఇప్పుడు ఎందుకు ప్రశ్నిస్తున్నారన్నారు. అనంతరం దుకాణదారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక అధికారులు సంతోష్‌బాబు, సూర్యనారాయణలు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం విచారణ పారదర్శకంగా చేపట్టామని విచారణ మూడు, నాలుగు రోజులు కొనసాగుతుందని అనంతరం విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి కృష్ణకుమారి శేషు, వైస్ ఎంపిపి మల్లెల రాణి బ్రహ్మయ్య, ఎంపిడివో విజయశ్రీ, ఎంపిటిసిలు క్రాంతికుమార్, సౌజన్య బాలకృష్ణ, లిక్కి గురవమ్మ, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ జయబాబుపై జనవరి 11న అవిశ్వాసం

**ఉత్తర్వులు జారీ చేసిన ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి**

**రాష్ట్రంలోనే మొదటిసారిగా అవిశ్వాసం**

**అవిశ్వాసం అనంతరం చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక**





**నేరేడుచర్లటౌన్ డిసెంబర్ 21 ప్రభాతవార్త :** నేరేడుచర్ల మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబుపై కౌన్సిలర్ల దరఖాస్తు మేరకు జనవరి 11న అవిశ్వాసం సమావేశాన్ని నిర్వహించాలని హుజూర్‌నగర్ ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.నేరేడుచర్ల మున్సిపాలీటి పరిధిలో 15వార్డులకు గాను 13వ వార్డు కౌన్సిలర్ చల్లా శ్రీలతారెడ్డి,వైస్ చైర్మన్,కౌన్సిలర్ల పదవులకు,బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థిగా పోటీచేసిన విషయం విదితమే.దీంతో 14మంది కౌన్సిలర్లకుగాను ఈనెల 13న 1వ వార్డు కౌన్సిలర్ కొణతం చినవెంకటరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్,సిపిఎం,బిఆర్ఎస్ వార్డ్ కౌన్సిలర్లు రణపంగ నాగయ్య,అలక సరిత,కొదమగుండ్ల సరిత,అమరవరపు లలిత భరత్,నూకల సుగుణమ్మ,బచ్చలకూరి ప్రకాశ్,బైరెడ్డి జితేందర్‌రెడ్డి,వేమూరి నాగవేణి నారాయణ,కుంకు సులోచనలు మున్సిపల్ చైర్మన్ జయబాబుపై అవిశ్వాసం కోసం జిల్లా కలెక్టర్‌కు,నేరేడుచర్ల మున్సిపల్ కమీషనర్‌కు దరఖాస్తు చేసుకోగా జనవరి 11న అవిశ్వాస సమావేశం ఏర్పాటు చేయాలని ఆర్డీవో ఉత్తర్వులు జారీ చేశారు.నేరేడుచర్ల మేజర్ గ్రామపంచాయితీని గతప్రభుత్వం 2018 సంవత్సరంలో నూతన మున్సిపాలీటిగా ఏర్పాటు చేసింది.2020సంవత్సరంలో 15వార్డులకు ఎన్నికలు నిర్వహించగా కాంగ్రెస్‌పార్టీ 7 వార్డులు,బిఆర్ఎస్‌పార్టీ 7వార్డులు,సిపిఎం 1వార్డులో విజయం సాధించారు.దీంతో కాంగ్రెస్‌పార్టీ కూటమికి 8కౌన్సిలర్లు,బిఆర్ఎస్‌పార్టీకి కౌన్సిలర్లుఉండగా మున్సిపల్ చట్టాలను ఉపయోగించుకొని బిఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి,ఎంపి బడుగుల లింగయ్యయాదవ్,ఎమ్మెల్సీలు సుభాష్‌రెడ్డి,బోడిగుంట వెంకటేశ్వర్లు ఎక్స్ అఫిషియో సభ్యులుగా నమోదు చేయించారు.కాంగ్రెస్‌పార్టీ నుండి నల్లగొండ ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,రాజ్యసభసభ్యుడు కెవిపి రామచంద్రరావులను ఎక్స్ అఫిషియో సభ్యులుగా నమోదు చేయించగా దీంతో బిఆర్ఎస్‌పార్టీకి ఎక్కువ సభ్యులుఉండటంతో బిఆర్ఎస్‌పార్టీ నుండి చందమల్ల జయబాబు చైర్మన్‌గా ఎన్నికయ్యారు.అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి ఓటమిచెందటంతో ఆయన సీటు,పదవీకాలం పూర్తికావడంతో ఎమ్మెల్సీలు సుభాష్‌రెడ్డి,బోడిగుంట వెంకటేశ్వర్లు ఓటు హక్కును కోల్పోయారు.కాంగ్రెస్‌పార్టీ నుండి ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఇటీవల ఎంపి పదవికి రాజీనామా చేయడంతో రాజ్యసభసభ్యుడు కెవిపి రామచంద్రరావు పదవీకాలం పూర్తికావడంతో ఓటు హక్కును కోల్పోయారు.ఇటీవల కౌన్సిలర్లు అలక సరిత,షేక్ షహనాజ్ కాంగ్రెస్‌లో చేరడంతో కాంగ్రెస్‌పార్టీకి మెజార్టీ ఏర్పడింది.కొంతకాలం నుండి చైర్మన్‌కు,కౌన్సిలర్లకు మధ్య విభేదాలు తారాస్థాయికి చేరాయి.అలాగే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడంతో మున్సిపాల్టీలో రాజకీయాలు వేడెక్కి కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్లతో అసమ్మతిగా ఉన్న బిఆర్ఎస్ కౌన్సిలర్లుతోడై ప్రస్తుత చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టాలని నిర్ణయించుకొని దరఖాస్తు చేయగా జనవరి 11న ఉదయం 11గంటలకు అవిశ్వాస సమావేశం ఏర్పాటుచేసి అలాగే మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎన్నిక కూడా నిర్వహించాలని ఆర్డీవో ఆదేశాలు జారీ చేశారు.అయితే రాష్ట్రంలో మున్సిపాల్టీలో అవిశ్వాసం ఏర్పాటుచేసిన మున్సిపాల్టీగా నేరేడుచర్ల మున్సిపాల్టీ చరిత్రలోకి ఎక్కడం విశేషం.

## మానవత్వం చాటుకున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్



**నకిరేకల్,డిసెంబర్ 21, ప్రభాతవార్త :** శాలిగౌరారం మండలం పెర్కకొండారం గ్రామానికి చెందిన గందమల్ల మదన్ తేజ (తండ్రి రాములు) ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్ తో బాధపడుతూ నల్గొండ ఐకాన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. వీరికి నకిరేకల్ కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు గురువారం ఉదయం ఐకాన్ హాస్పిటల్ వెళ్లి రూ.20,200ల సహాయం అందించారు. రాములు కుటుంబం లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బ్రహ్మదేవర నరేష్, రాసమల్ల శ్రీను, ప్రవీణ్,శ్రీకాంత్, సైదులు, శ్రవణ్‌పాల్గొన్నారు.లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ మేము ప్రతి ఒక్కరం గత 3సం.లుగా ప్రతి నెల 200 రూపాయలు జమ చేస్తూ వచ్చిన డబ్బులతో ఇలా ఆపదలో ఉన్న వారికి సహాయం అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికీ 204 సభ్యులయ్యారని తెలిపారు. వీరు చేస్తున్న మంచి పనిని అందరూ ప్రశంసిస్తున్నారు.

## స్వామి వారి హుండీల ఆదాయం 27 లక్షలు



**నార్కట్‌పల్లి, డిసెంబర్ 21 ప్రభాతవార్త**

ప్రసిద్ధ శైవ క్షేత్రం చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు గత 28 రోజులలో స్వామి అమ్మవార్లకు సమర్పించిన కానుకల హుండీల ఆదాయం రూ.27,72,240/- వచ్చినవి.గురువారం స్వామి వారి మహామండపంలో , గట్టు క్రింద అమ్మవారి ఆలయంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీల లెక్కింపును ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.నవీన్ , దేవాదాయ శాఖ నల్లగొండ డివిజన్ పరిశీలకురాలు ఎమ్.వెంకటలక్ష్మి ల పర్యవేక్షణలో నిర్వహించారు.అమ్మవారి ఆలయ హుండీ ఆదాయం రూ.3,94,730/-, స్వామి వారి హుండీల ఆదాయం రూ.23,77,510/- మొత్తం రూ.27,72,240/- అదే విధంగా అన్నదానము హుండీ ఆదాయం రూ.55,002/- వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి తెలిపారు.నందిగామ శ్రీ దుర్గా శివసాయి సేవా సమితి సభ్యులు , ఐడిబిఐ చెర్వుగట్టు బ్రాంచి సిబ్బంది మరియు దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

## యాదాద్రి నూతన ఈవోగా ఎం.రామకృష్ణారావు



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామివారి ఆలయానికి నూతన ఈవోగా ఎం.రామకృష్ణారావు పదవి బాధ్యతలు స్వీకరించారు. ముందుగా శ్రీ లక్ష్మీనరసింహస్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఈనెల 23న జరిగే ముక్కోటి ఏకాదశి కార్యక్రమానికి ఏర్పాట్లను పర్యవేక్షించారు.



## యాదాద్రి ఆలయ ఈవో రాజీనామా



**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:** ప్రముఖ్య పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరింహస్వామివారి ఆలయ కార్య నిర్వహణ అధికారి గీతరెడ్డి గురువారం తన పదవికి రాజీనామా చేశారు. యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం నుంచి ఇప్పటివరకు గీతారెడ్డిని ఈవోగా కొనసాగించారు. అయితే ఇదే క్రమంలో ఆలయ నిర్మాణం స్టార్ట్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు స్థానికుల నుంచి రాజకీయ నాయకుల నుంచి భక్తుల నుంచి అనేక విధమైన ఆరోపణలు ఎదుర్కొంటూ ఉన్నప్పటికీ గత ప్రభుత్వం తనని తొలగించకుండా ఇప్పటివరకు పదవి కాలానిన పెంచుతూ వచ్చారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారడంతో ఆలయ నిర్మాణ విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకొని గతంలో జరిగిన అవకతవకల గురించి ప్రశ్నించాలని స్థానికులు రాజకీయా నాయకులు ఆలోచిస్తూ ఇకనైనా ఈ ఆలయ ఈవో పదవి నుంచి దించేయాలని ఎన్నో విధాలుగా చర్చించుకోవడం జరుగుతోందని ప్రజలు అంటున్నారు. అయితే ఇదే క్రమంలో ఆకస్మాత్తుగా యాదాద్రి ఆలయ ఈవో తన పదవికి రాజీనామా చేశారు.